ధరణిలో తప్పులు రాకుండా చూడాలి : కలెక్టర్

నవతెలంగాణ- బాలానగర్



ధరణిలో తప్పులు రాకుండా చూడాలని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర అన్నారు. బాలానగర్ తహసీల్దార్ కార్యాలయాన్ని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర సోమవారం తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ధరణిలో తప్పులు రాకుండా చూడా లని సూచించారు. పొలాలు భూములు కొని వేరే దగ్గర ఉన్న వారిని పిలిపించి భూముల సమస్యలు పరిష్క రించాలని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డిని ఆదేశించారు. భూముల పైన సమగ్ర సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఆమె అన్నారు..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
మంగళవారం | జూలై 16. 2024 | www.navatelangana.com

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నవతెలంగాణ - హన్వాడ



మండల పరిధిలోని వేపూరు ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం దేవుడా నాయక్‌కి, ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎం విజయలక్ష్మికి ఘనంగా వీడ్కోల సమావేశం నిర్వహించి సన్మానించారు. ఈ కార్యక్రమం లో దేవుజా నాయక్ మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలు ఇక్కడ పనిచేసి తనవంతుగా విద్యాభివృద్ధికి పాఠశాల అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. పాఠశాల విద్య అభివృద్ధికి ప్రతి ఉపాధ్యాయుడు తన వంతు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా వచ్చిన ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎం జ్యోతి శంకర్‌నీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గోపాల్ నాయక్ ,హెచ్ఎం జ్యోతి ,మాజీ ఎంపీపీ బాలరాజ్ ,బీసీటిఏ మండల అధ్యక్షుడు మల్లేష్ ,ఎస్ఎంసి మాజీ చైర్మన్ సత్యనారాయణ, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు భారతి బాయి, వైస్ చైర్మన్ స్రవంతి ,ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన అభివృద్ధికి స్వీకారం

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ నుండి రంగారెడ్డిగూడ వరకు డబుల్ రోడ్డుకు శంకుస్థాపన చేయుటకై విచ్చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ, స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికు, రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గజమాలతో శాలువాలతో సత్కారించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రంగారెడ్డిగూడ నుండి రాజాపూర్ వరకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సహకారంతో 30 కోట్లతో నూతనంగా వేస్తున్న డబుల్ రోడ్డును నేడు గౌరవ రాష్ట్ర శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ముఖ్యఅతిధులుగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్, ఆర్ఆర్ గూడా ఎంపీటీసీ శ్రీనునాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలి

- మండల విద్యాధికారి మంజుల దేవి

నవ తెలంగాణ- మిడ్జిల్



విద్యార్థులలోని నైపుణ్యతను వెలికి తీసి వారికి అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలని మండల విద్యాధికారి మంజుల దేవి ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం మండ లంలోని రాణి పేట పాఠశాలను అకస్మిక తనిఖీ నిర్వహించారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికలను విద్యార్థుల హాజరు రికార్డులను మధ్యాహ్న భోజన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడు బరువు అనుకోకుండా బాధ్యతగా పనిచేయాలని పేద పిల్లలకు చదువు నేర్పడానికే ప్రభుత్వము ఉపాధ్యాయులకు జీతాలు ఇస్తుందని తెలిపారు. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పనిచేయాలని ఉపాధ్యా యులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా గ్రహించాలని సూచించారు. ప్రతిరోజు పాఠశాలకు విద్యార్థిని పంపించే బాధ్యత తల్లిదండ్రులదేనని తెలిపారు. ఉపాధ్యాయులందరూ కూడా సమయానికి రావాలని క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులకు నేర్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహను, ప్రభావతి తదితరులు ఉన్నారు. ఫోటో రైట్ అప్ రాణి పేట పాఠశాలలో విద్యార్థి చేత పాఠాన్ని చదివిపిస్తున్న మండల విద్యాధికారి మంజుల దేవి.

సమస్యల పరిష్కరించాలని పెన్షనదార్ల నిరసన



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ లోని ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల సాధనాకోసం రాష్ట్ర పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ సమితి ఇచ్చిన దశలవారీ పోరాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మహబూబ్ నగర్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేశారు.అనంతరం ముఖ్యమంత్రికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ ద్వారా సమర్పించారు. నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులు చేతబూని నినాదాలతో కలెక్టరేట్ ప్రాంగణాన్ని దద్దరిల్ల చేశారు .100 మందికి పైగా వివిధ ప్రభుత్వ విభాగాల్లో పనిచేసిన పెన్షనర్లు ఈ కార్యక్రమానికి హాజరైనారు.రాష్ట్ర జేఏసీ పక్షాన పరిశీలకులుగా ఎం భరత్ రెడ్డి, సి.హెచ్ .ఓంప్రకాష్ ,జి ప్రకాష్ రావు విచ్చేశారు. జిల్లా జేఏసీ పక్షాన కే రామదాసు, కేసీ వెంకటేశ్వర్లు ,ఎస్ కిష్టయ్య, వెంకట్ స్వామి గౌడ్ ,కే వామన్‌కుమార్ తదితరులు కార్యక్రమాన్ని నిర్వహించారు పెన్షనర్ల జేఏసీ ఎన్నో మార్లు నూతన ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకువెళ్లినా ప్రతినెలా ఒకటో తేదీన పెన్షన్ చెల్లించడం తప్ప మరే సమస్య పరిష్కారం కాలేదని, ఇప్పటికే పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలకు ఈ నెల నుంచి మరో డి ఏ తోడైందని ,ఈ బకాయిలు చెల్లించాలని, ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ తో అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో నగదు రహిత చికిత్స అందించాలన్నారు.ప్రతి జిల్లాలో కనీసం రెండు, హైదరాబాదులో 10 వెల్ నెస్ సెంటర్లు అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేయాలని, 398 రూపాయల వేతనంతో పనిచేసి రిటైర్ అయిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లతో పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వాలని, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా పెన్షనర్స్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, గత ప్రభుత్వం నామమాత్రంగా ఐదు శాతం ఇచ్చిన ఐఆర్ను 20 శాతానికి పెంచాలని ,'కమ్యూటేషన్ విలువ' తిరిగి చెల్లించే కాలాన్ని 15 సంవత్సరాల కు బదులు 12 సంవత్సరాలకు కుదించాలని, తెలంగాణ ఇన్సెంటివ్ను పెన్షనర్లకు మంజూరు చేయాలని' ప్రతి జిల్లాలోనూ హైదరాబాదులోనూ పెన్షనర్స్ భవనాలు నిర్మించాలని తదితర డిమాండ్లతో నిరసనను కొనసాగించారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి ముందుకు రాకపోతే జూలై 30న హైదరాబాద్ ఇందిరాపార్కు దగ్గర పెద్ద ఎత్తున జరిగే మౌన ప్రదర్శనకు పెన్షనర్లంతా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే క్యాంపస్ ముందు అంగన్వాడీల ధర్నా



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రిటైర్మెంట్ తర్వాత అంగన్వాడి టీచర్లకు బెనిఫిట్ ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లబెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీస్ ముందు వందలాదిమంది అంగన్వాడీలు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా గౌరవాధ్యక్షులు నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ జీవో 10ని రద్దుచేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ పెంచుతూ టిఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని. హెల్పర్లకు పాత పద్ధతిలోనే ప్రమోషన్ ఇవ్వాలని, టీచర్కు రెండు లక్షల రూపాయలు, హెల్పర్ కు లక్ష రూపాయలు జీతంలో చివరి నెలలోని సగం పెన్షన్ గా నిర్ణయించాలని, అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ,గ్రాట్యూటి సౌకర్యం కల్పించాలని. 24 రోజుల సమ్మె కాలం వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్లకు హెల్పర్లకు గ్రాటిటి చెల్లించాలని ,మట్టి ఖర్చులకు జీవో నెంబర్ 11ను సవరించి అంగన్వాడి హెల్పర్లకు కూడా టీచర్లతో సమానంగా 20,000 చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా పనిచేసిన అంగన్వాడీలను దుర్మార్గంగా ఇంటికి పంపే నిర్ణయాన్ని ఉపసంహరించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరం తెలంగాణ చౌరస్తా నుంచి ప్రదర్శనగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ చేరుకొని నిరసన తెలియజేస్తుండగా ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి అంగన్వాడీలతో ముఖాముఖిగా మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ముఖ్యమంత్రితోనూ, సంబంధిత మంత్రి సీతక్క తోను చర్చలు జరుపుతానని యూనియన్ గా కూడా వస్తే ప్రభుత్వాన్ని కల్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ నగర కార్యదర్శి రాజ్ కుమార్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు దామాయపల్లి వెంకటయ్య, కృష్ణవేణి, జ్యోతి,మంజుల,అనురాధ,నరసమ్మ, పాల్గొన్నారు.

పాలమూరును అభివృద్ధి చేస్తాం

- రాజకీయాలకు కతీతంగా గ్రామాలు అభివృద్ధి చేస్తాం
- రోడ్లు ,భవనాలు, సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ- మిడ్జిల్

పాలమూరు జిల్లాను అన్ని రంగాలలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసి చూపిస్తామని రోడ్లు ,భవనాలు, సినిమా ఫోటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రెడ్డి గూడ నుండి మిడ్జిల్ వరకు డబల్ బీటీ రోడ్డు మరమ్మతులకు 12 కోట్ల రూపాయలతో పనులకు పాలమూరు ఎంపీ డీకే అరుణ, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ, మిడ్జిల్ మండలం నుండి జెడ్పిటిసిగా గెలిచిన రేవంత్ రెడ్డి తెలంగాణకు రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రి కావడం మిడ్జిల్ నాయకులు గొప్పతనమని కొనియాడారు. పాల మూరు జిల్లా నాయకుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ద్వారా పాలమూరు జిల్లాను అన్ని రంగాలలో



బాలానగర్‌లో..

అభివృద్ధి చేసుకుందామని ఆయన తెలిపారు. కేంద్ర మంత్రి గట్కరి తెలంగాణ రాష్ట్రానికి రాజకీయాల కచ్చితంగా నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు. పాలమూరు ఎంపీడీకే అరుణ మాట్లాడుతూ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వ సహకారంతో పాలమూరు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని తండాలకు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా బీటీ రోడ్లు మంజూరు చేస్తామని తెలిపారు.ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



మిడ్జిల్‌లో..

మాట్లాడుతూ, జడ్చర్ల నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహక రించాలని కోరారు.ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాలమూరు ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, తహసీల్దార్ రాజు నాయక్, ఎంపీ ఓ అనురాధ, నాయకులు గౌస్ రబ్బాని, అల్వాల్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, మహమ్మద్ గౌస్, త్రిపుర సుందరి, రాజేశ్వర్ , భాస్కర్ రెడ్డి, శంకర్ నాయక్, బాలయ్య, వెంకట శివప్రసాద్, మల్లికార్జున రెడ్డి, మున్ననూరు జంగయ్య ,వెంకటయ్య, ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్,బీజేపీ పార్టీల నాయకులు ఉన్నారు.

డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ- బాలానగర్

డబుల్ రోడ్లకు శంకుస్థాపన చేసిన మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీ. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం లోని బాలానగర్ మండల కేంద్రము నుంచి జడ్చర్ల మండలం గంగాపూర్ వరకు 56 కోట్ల రూపాయలు విలువ చేసే డబల్ రోడ్డు పనులకు సోమవారం రోడ్లు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి.షాద్నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శీనివాస్‌రెడ్డి మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ. శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రాజాపూర్ మండల కేంద్రం నుండి రంగారెడ్డి గూడా గ్రామం వరకు డబుల్ బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నవ పేట మండలం నుండి తిరుమలపూర్ గ్రామం వరకు డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడిల సమస్యలపై మంత్రిని అడ్డగించిన సీఐటీయూ దీప్లా నాయక్

నవతెలంగాణ- రాజాపూర్

అంగన్వాడీ టీచర్లు , హెల్పర్లకు నష్టం కలిగించే జీవో నెంబర్ 10ని వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ అన్నారు. అంగన్వాడి టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయలు ఇవ్వాలని, సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రంగారెడ్డిగూడలో ఎమ్మెల్యే ఇంటి ముట్టడిలో భాగంగా అక్కడికి వచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అడ్డగించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఈ ప్రభుత్వం అమలు చేయకుండా మళ్లీ పాత జీవోలను అమలు చేస్తూ అంగన్వాడీలకు హెల్పర్లకు నష్టం కలిగించే విధంగా ఉందన్నారు. జులై ఫస్ట్ నుండి జీవో నెంబర్ 10ని అమలు చేస్తా ఉందన్నారు. గత ప్రభుత్వంలో మంత్రులుగా హరీష్ రావు, సత్యవతి రాథోడ్ ఇచ్చిన హామీలు అంగన్వాడి టీచర్లకు రెండు లక్షలు, హెల్పర్లకు లక్ష ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీలను అమలు చేయకుండా మళ్లీ పాత పద్ధతిలో అంగన్వాడీలకు లక్ష హెల్పర్లకు 50 వేలు ఇస్తామని, జీవో నెంబర్ 10 నీ అమలు చేయడం అంగన్వాడీలకు ద్రోహం చేయడమే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్వాడీలకు 18000 వేతనాలు ఇస్తామని బీమా సౌకర్యం కల్పిస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరుచారన్నారు.. ఆ హామీలను అమలు చేయాలన్నారు. అంగన్వాడీలకు రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, మంత్రిని కోరడం జరిగింది. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోగా పైగా వ్యతిరేక విధానాలను వేగవంతంగా అమలు చేయడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి టీచర్లు హెల్పర్లు ఆందోళనకు గురవుతున్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సరోజ జిల్లా నాయకురాలు ప్రభావతి, కమల, సునీత, రాజేశ్వరి, స్వాతి, గౌసియా బేగం, రవికుమారి, జయమ్మ లీలావతి తో పాటు నాలుగు మండలాల అంగన్వాడి టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు..



లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలలో ప్రమోషన్లు ఇవ్వాలి

- యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

లెఫ్ట్ ఓవర్ ఏజెన్సీల్లో ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని బదిలీ అయిన ఎస్జిటి ఉపాధ్యాయులు అందరికీ విడుదల చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఉప విద్యాధికారి, ఎంఈఓ,డైట్,బీ ఈ డి లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలి. వారు డిమాండ్ చేశారు.జూన్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలను ప్రతిష్టాత్మకంగా చేపట్టి పూర్తి చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టి ఎస్ యు టి ఎఫ్) రాష్ట్ర ప్రభుత్వాన్ని మరియు రాష్ట్ర, జిల్లా విద్యాశాఖ అధికారులను అభినందిస్తున్నా మన్నారు. 19 సంవత్సరాలుగా పెండింగ్ ఉన్న పండితుల, వ్యాయామ ఉపాధ్యాయుల ఉన్నతీకరణ పోస్టులలో ప్రమోషన్లు కల్పించి పదివేల మంది పండితులు, పీఈటీలకు ప్రయోజనం కల్పించారని,9 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న అన్ని కేడర్ల ప్రమోషన్లను పూర్తి చేయడం వల్ల మరో 10 వేల మందికి పదోన్నతులు లభించాయని రాష్ట్రం మొత్తంగా 20,000 మంది పదోన్నతులు పొందారని, 6 ఏళ్లగా పెండింగ్ లో ఉన్న బదిలీల



ప్రక్రియను చేపట్టడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా47వేల మంది ఉపాధ్యాయులు బదిలీ కాబడ్డారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలను ప్రతిష్టాత్మక చేపట్టడాన్ని టీఎస్ యుటిఎఫ్ అభినందిస్తున్నదని, అన్ని గురుకుల పాఠశాలలలో కూడా ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియను కొనసాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఉపాధ్యాయుల పక్షాన తమ సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు.ఉపాధ్యాయులంతా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు.బదిలీ అయినా ఎస్జిటి ఉపాధ్యాయులందరినీ విడుదల చేయాలని, ఆన్లైన్ విధానంలో జరిగిన బదిలీలలో సాంకేతిక పొరపాట్ల వల్ల ఇబ్బంది కలిగిన ఉపాధ్యాయులకు తగిన న్యాయం చేకూర్చాలన్నారు. ప్రతిష్టాత్మ కంగా ప్రమోషన్లు బదిలీలు నిర్వహించిన ప్రభుత్వం,ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ కోసం వెంటనే డిప్యూటీ విద్యాశాఖ అధికారులను,ఎంఈఓ లను నియమిం చాలని, ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలన్నారు. డైటు, బీఈడీ కళాశాలలో ఉపాధ్యాయ విద్యను బలోపేతం కోసం ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని కోరారు. జూనియర్ లెక్చరర్ పోస్టులలో ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.మోడల్ స్కూల్స్ బదిలీలకు సంబంధించి హైకోర్టులో ఉన్న కేసును సత్వరమే పరిష్కరించి బదిలీలు అమలు జరిగేలా చూడాలని, కేజీబీవీ , యుఆర్ఎస్ లలో గల ఖాళీల్లో సిబ్బందికి బది లీలు నిర్వహించిన అనంతరమే నూతన నియామకాలు చేపట్టాలని కోరారు.మానసిక,శారీరక ఒత్తిడికి గురిచేస్తున్న గురుకులాల టైం టేబుల్ సవరించాలని డిమాండ్ చేశారు. పాఠశాలల పరిశుభ్రతకై పారిశుధ్య కార్మికులను నియమించాలని.అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ (యు ఆర్ ఎస్) ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే వర్తింప చేసి,ఉద్యోగులతో సమానంగా అన్ని సెలవులు వర్తింప చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ మిడ్జిల్

గుండెపోటు వచ్చి మండలంలోని వాడ్యాల గ్రామానికి చెందిన బుర్ర వెంకటయ్య కు గుండెపోటు వచ్చి సోమవారం తెల్లవారుజామున మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్ కుమార్ అంత్యక్రియలకు 5000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మిడ్జిల్ వ్యాపార సంఘం కమిటీ సభ్యుడు వాడ్యాల్ గ్రామానికి చెందిన బొర్ర వెంకటయ్య గుండెపోటుతో మరణించడం విషయం తెలుసుకున్న వ్యాపార సంఘం కమిటీ సభ్యులు అతని కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి అనంతరం అంత్యక్రియల ఖర్చులకు వ్యాపార సంఘం కమిటీ అధ్యక్షుడు గంజి కృష్ణ ఆధ్వర్యంలో 5000 రూపాయలు అతని కుటుంబ సభ్యు లకు అందజేశారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు జహీర్, బసవరాజు, సాయికుమార్, రహీం, వ్యాపార సంఘం నాయకులు, శంకర్, మంగలి నరసింహ, శ్రీని వాసులు, సుదర్శన్ ,భీమ్ రాజ్, పాల్గొన్నారు.

మున్ననూరులో పూర్తి స్థాయి ఐటీడీఏను ఏర్పాటు చేయాలి

- ఆగస్టు 15లోగా చెంచుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ఉద్యమమే
- జీసీసీ ద్వారా 16 రకాల ఆహార వస్తువులు సరఫరా చేయాలి
- చెంచుల సాగు భూములపై అటవీ అధికారుల దాడులు ఆపాలి
- తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బండారు రవికుమార్

నవ తెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

విస్తారమైన నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న మున్నూరులో పూర్తిస్థాయి ఐటీడీఏను పునరుద్ధరించాలి.చెంచుల సాగు భూములను అక్రమంగా స్వాధీనం చేసుకున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. జిసిసి ద్వారా 16 రకాలైన వంట వస్తువులను సరఫరా చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. ఆగస్టు 15 లోగా చెంచుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం. నల్లమల లోని చెంచులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి తదితర అంశాలపై సోమవారం అచ్చంపేట ఆర్డీఓ కార్యాలయాన్ని చెంచులు ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మైదాన ప్రాంత దలారుల ఆగడాల వల్ల ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో చెంచులు ప్రతి ఏటా తగ్గిపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పనులు అమలు చేస్తూ నల్లమల ప్రాంతంలో ఉండే ఆదివాసీ చెంచులకు ఉపాధి పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి చెంచు కుటుంబానికి ఉండడానికి ఇల్లు ఉపాధితో పాటు 35 కేజీల బియ్యం పప్పు



చింతపండు తదితర వస్తువులు సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ జిల్లా నుంచి ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి జిల్లాలో పూర్తిస్థాయి ఐటిడిఏ అధికారి లేకపోవడం పాలకవర్గాల వైఫల్యానికి నిదర్శనం అన్నారు. చెంచు యువతీ ఈశ్వరమ్మ పై సభ్య సమాజం తలదించుకునేలా దాడి చేసి అవమానపరిచిన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.చెంచు కుటుంబాలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని పాలమూరు రంగారెడ్డి కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో ముంపుకు గురైన భూములకు పరిహారము ఇవ్వడంతో పాటు సాగు భూములు అందజేయాలని ఆయన అన్నారు.

పట్టా లేకున్నా చెంచులు భూములను సాగు చేసుకోవచ్చు : తొడసం భీంరావ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు

ఆదివాసి గిరిజనులు చెంచులు పట్టా లేకపోయినప్పటికీ భూములను సాగు చేసుకునే వెతలుబాటు ఉంది. వీరికి ఎలాంటి నోటీసు ఇవ్వకుండా భూముల నుండి నిర్వాసితులను చేసి అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు. చెంచు పెంటల తీర్మానం ద్వారా వీరికి హక్కులు వస్తాయి తప్ప భూములు స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వానికి అధికారం లేదు. నిరక్షరాస్యులైన చెంచులను ప్రలోభ పెట్టి ఎకరాను 15 వేలకు కొనుగోలు చేసిన దయనీయ పరిస్థితి ఇక్కడ నెలకొంది అన్నారు. ఇక్కడ సారాను అమ్మే నాగమ్మపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కృష్ణానది సమీపంలో ఉండి కూడా వీరికి చేపలు పట్టే అధికారం లేకుండా పోయిందని ఆయన అన్నారు.కొంతమంది చెంచులకు భూములు ఉంటే పట్టాలు లేవని పట్టాలు ఉన్నవారికి భూములు చూపించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు రంగారెడ్డి లిఫ్టులో 36 కుటుంబాలు సాగు భూములు కోల్పోతే వీరికి పరిహారం ఇవ్వకపోగా సాగు భూములు సైతం చూయించలేదన్నారు.

కడుపు మాడి చస్తున్న చెంచులు ధర్మానాయక్. గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు

పాలకుల విధానాల వల్ల సర్వం కోల్పోయి కడుపు మాడి చనిపోయే రోజులు దాపురించాయి. తాగు భూములు లేవు ఉపాధి కొరవడింది కనీసం వీరికి ఉండడానికి ఇల్లు కూడా లేదు. అందుకే వీరి కోసం ఒక ప్రత్యేకమైన ప్యాకేజీని ఏర్పాటు చేసి మీరు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి. ప్రతి చెంచు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.

అన్యాక్రాంతమైన భూములను చెంచులకు అప్పజెప్పాలి వర్ధం పర్వతాలు,సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్

అమాయకులైన చెంచుల నుండి స్వాధీనపరచుకున్న తాగు భూములను వెంటనే తిరిగి వారికి అప్పగించాలి. అటవీ అధికారుల ఆగడాలను అరికట్టేదుకు చర్యలు తీసుకోవాలి. అంత్యోదయ కార్డులు వికలాంగులకు పింఛన్లు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెంచు భూములపై విచారణ చేసి చెంచులకు న్యాయం జరిగేలా చూడాలి.

దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తిని కాపాడే బాధ్యత ప్రభుత్వానికి కృష్ణారెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యులు

ఈ దేశంలో పుట్టిన ప్రతి వ్యక్తిని క్షేమంగా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు ఉంది. చెంచులు ఆదివాసి గిరిజనుల జీవన విధానం చూస్తుంటే గుండె తరుక్కుపోతుంది. అందుకే మన పెద్దలు మంత్రాలకు చిత్తకయలు రాలవు అని చెప్పారు. గిరిజనులు ఆదివాసి చెంచులు పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. 15 ఆగస్టు లోపు గిరిజనులు చెంచుల సమస్యలు పరిష్కారం చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చూస్తామని హెచ్చరించారు.

IN THE COURT OF HON'BLE III ADDL DISTRICT JUDGE:: MAHABUBNAGAR
GWOP No: 12 of 2024

Between:-
Chitike Sumalatha ...Petitioner
And
Whom so ever it may concern and another ..... Respondent

NOTICE

To,
To Whom so ever concerned .... Respondent

The above petition was filed U/s 10 of Guardians and wards act for permission of the court to sell the share of petitioner in the petition schedule property by the petitioner. The above case stands on 31/07/2024 before the above court, if anybody is having any objection on the said property, they may submit their claims or objections before the above court on the said date at 10.30 AM, if no objections are received the matter will be decided on the material available on record.

SCHEDULE PROPERTY

A. **Flat No 402** consists of 2BHK with built area 1016.4 Sq ft along with 26.30Sq yards worth Rs. 12, 20,000/-with boundaries **North:** Open to Sky,**South:** Flat No 403, **East:** Staircase, Lift and Corridor and **West:** Open to Sky and

B. **Flat No 403** consists of 2BHK with built area 1016.4 Sq ft along with 26.30 Sq yards worth Rs. 12, 20,000/- with boundaries **North:** Flat No 402, **South:**Open to Sky, **East:** Staircase, Lift and Corridor and **West:** Open to Sky.

"By the order of the Court"
G Karthik
B.Tech.,LL.B,
Date: 15/07/2024 Advocate,
H.No.7-4-5/2,
Venkateshware colony
Mahabubnagar.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
మంగళవారం | జులై 16, 2024 | www.navatelangana.com

విద్యుత్ సమస్యలపై రైతుల ఆందోళన



నవతెలంగాణ-పెబ్బేరు

విద్యుత్ సరఫరాలో నెలకొన సమస్యలను పరిష్కరించాలంటూ సోమవారం మండలంలోని యాపర్ల, గుమ్మడం గ్రామ రైతులు రైతు సంఘం ఆధ్వర్యంలో పెబ్బేరులోని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుమ్మడంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో చీటికిమాటికి విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారని, యాపర్ల గ్రామానికి వెళ్లే ఫీడర్ లైన్‌లో నిరంతరం ఏదో సమస్యతో సరఫరా నిలిచిపోతుందన్నారు. దీంతో రైతులు, గృహ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సమస్యను త్వరగా పరిష్కరించి నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు కావలి కురుమన్న, నాగేష్, బొల్లి ఆంజనేయులు, నరసింహ , రైతులు పాల్గొన్నారు.

కాటమయ్య కిట్ల పంపిణీపై హర్షం

నవతెలంగాణ -పెబ్బేరు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీతా కార్మికులకు కాటమయ్య కిట్లను పంపిణీ చేయడం హర్షణీయమని గౌడ సంఘం నాయకుడు, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్‌లో గౌడ సంఘం నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గీతా కార్మికుల భద్రత కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాటమయ్య కిట్లను పంపిణీ చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల కుల వృత్తులకు అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో గౌడ సం ఘం నాయకులు రామన్‌గౌడ్, సురేందర్ గౌడ్, రాజశేఖర్ గౌడ్, రాము గౌడ్, బసవరాజ్ గౌడ్ , బీచుపల్లి గౌడ్ రాజ గౌడ్ కృష్ణ గౌడ్, శ్యాంసుందర్ గౌడ్, వెంకటన్న గౌడ్ ,భాస్కర్ గౌడ్, కృష్ణ గౌడ్ ట్రైలర్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం.. రోడ్డెక్కిన మహిళలు

- తాగునీటి సమస్యను పరిష్కరించాలంటూ ఖాళీ బిందెలతో రాస్తారోకో
- ఎక్కడివక్కడే నిలిచిన వాహనాలు
- ఇబ్బందులు పడ్డ వాహనదారులు

నవతెలంగాణ-అమరచింత

తాగునీటి సమస్యను పరిష్కరించాలంటూ సోమవారం అమరచింత మునిసిపాలిటీలోని బీసీ కాలనీవాసులు రాస్తారోకో చేపట్టారు. తాగునీటి సమస్యన పరిష్కరించే వరకు ఆందోళన విరమించేది లేదంటూ మహిళలు ఖాళీ బిందెలతో పాత బస్టాండ్ వద్ద రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 6,7 వార్డుల్లో తాగునీటి సరఫరా లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్, పాలకవర్గం సభ్యులు వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దాదాపు గంట పాటు కాలనీ వాసులు రోడ్డుపై బైఠాయించడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచి పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాలనీవాసులకు సీపీఐ(ఎం) మండల నాయకులు ఎస్.అజయ్, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల నాయకులు కే.రాజన్న మద్దతు తెలిపారు. సమస్యను వెంటనే పరిష్కరించక పోతే ఆందోళన విరమించేంది లేదని వారు భీష్మించడంతో మున్సిపల్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ కృష్ణయ్య అక్కడికి చేరుకొ ని కాలనీలో నెలకొన్న తాగునీటి ఎద్దడిని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో కాలనీవాసులు రాస్తారోకోను విరమిం చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రమేష్, పారిపల్లి శ్రీనివాసులు, రామలింగం, దామోదర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



మహిళలతో కలిసి ఖాళీ బిందెలతో రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

- సివిల్ కోర్టు న్యాయమూర్తి జానకి



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి జానకి

నవతెలంగాణ- వనపర్తి

బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వై. జానకి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కులపై నిర్వహించిన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యువత చెడును ద ం చేసి విజ్ఞానాన్ని పొందే మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం బాలలకు ఎన్నో హక్కులు కల్పించిందని వాటి పరిరక్షణకు కృషి చేద్దామన్నారు. నేటి సమాజంలో విజ్ఞానం చరవాణి రూపంలో అరిచేతిలోకి వచ్చిందన్నారు. ఫోను ద్వారా సమాజానికి ఉపయోగపడే అంశాలు మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, సేవాభావం వంటి అంశాలను పిల్లలు అనుసరించాలన్నారు. విద్యార్థులు సన్మార్గంలో పయనించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యావంతులు, సంఘాలు, సంస్థలు తగిన చొరవ చూపాలని వివరించారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్. బాలనాగయ్య, సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్, న్యాయవాద సంఘం ఉపాధ్యక్షుడు డి. కృష్ణయ్య, న్యాయవాది నరేందర్ బాబు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తారాబాయి, ఉపాధ్యాయులు కే. నరేష్ కుమార్, శివారెడ్డి, రవి ప్రకాష్ గౌడ్, కే.శ్రీనివాస్ రెడ్డి, లోక్ అదాలత్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలి

- టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా

నవతెలంగాణ-వనపర్తి

వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై దృష్టి సారించాలని టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఎంఎ ఖాదర్ బాషా జిల్లా అధికారులను సోమవారం ఒక ప్రకటనలో కోరారు. పట్టణంలోని వార్డుల్లో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. మున్సిపాలిటీలు, గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, గుంతలను పూడ్చాలని, ప్రతి వార్డులో బ్లీచింగ్ పౌడర్ ఆయిల్ బాల్స్, ఫాగింగ్ ఏర్పాట్లతో దోమల నివారణకు కృషి చేయాలని సూచించారు. మంచినీటి ట్యాంకులను ప్రతి నెలా 1,11,21 తేదీల్లో తప్పనిసరిగా క్లీనింగ్ చేసి క్లోరినేషన్ చేపట్టాలని, షెడ్యూలు ప్రకారం ఫాగింగ్ పనులు పకడ్బందీగా చేపట్టి దోమల నివారణకు కృషి చేయాలని సూచించారు. ప్రతి వారం రోజులకోసారి మున్సిపల్ అధికారులు మురుగు కాలువలో బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలన్నారు. వార్డులోని ఓపెన్ ప్లాట్లలో పెరిగిన, పిచ్చి మొక్కలను తొలగించాలని మున్సిపల్ అధికారులను కోరారు.

మూలమల్లలో మొసళ్ల కలకలం



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని మూలమల్ల గ్రామంలో మొసళ్ల సంచారం కలకలం రేపింది. గ్రామానికి వెళ్లే చెరువు కట్టపై ఆదివారం రాత్రి మూడు మొసళ్లు కనిపించడంతో గ్రామ యువకులు ఫోన్లలో ఫోటోలు తీసి అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అధికారులు గ్రామ చెరువులో ఉన్న మొసళ్లను బంధించి కృష్ణా నదిలో వదలాలని కోరారు.

ఘనంగా ఇమామ్, ఖాసీం పీర్ల సవారీ



అమరచింతలో ఇమామ్ ఖాసిం పీర్ల సవారి

నవతెలంగాణ- అమరచింత

అమరచింత పట్టణంలో కొలువు దీరిన ఇమామ్, ఖాసీం పీర్ల సవారి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ వార్డులలోని పీర్ల చావిడిల్లో ప్రతిష్ఠించిన పీర్లకు భక్తులు మొక్కుబడులను సమర్పించుకొని పీర్ల సవారిలో పాల్గొన్నారు. అలాగే మండలంలోని నందిమల్ల, మస్తీపూర్, నాగల కడుమూర్‌లో నెలకొల్పిన ఖాసీం పీర్లను అమరచింత పట్టణానికి ఊరేగింపుగా తెచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని మోసట్ల వద్ద పీర్లు అలాయ్ బలాయ్ చేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో కులమతాలకతీతంగా భక్తులు పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు.

ముమ్మరంగా కురుమూర్తి రాయ ఎత్తిపోతల పనులు

నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండలంలోని కురుమూర్తి రాయ ఎత్తిపోతల పథకం పనులు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు లిఫ్ట్ ప్రెసిడెంట్ రాజవర్ధన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరంలో కొత్తపల్లి, దుప్పల్లి, అమ్మాపూర్, కురుమూర్తి గ్రామాల రైతులు తమ పంటలను పండించుకోవాలనే సదుద్దేశంతో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో లిఫ్ట్ నుంచి నీళ్లు రాకపోవడంతో రైతులు నిరాశకు గురయ్యారని, లీకేజీలు, లిఫ్ట్ కార్యాలయం దగ్గర చేసే రిపేర్లు, పైపు లైన్ల మరమ్మతులు చేపట్టక పోవడంతో నీళ్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. అలాంటి దుస్థితి రైతులకు రావద్దని జీఎంఆర్ ప్రత్యేకంగా దృష్టి సారించి పనులు ముమ్మరం చేసేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు పొలాలకు సమృద్ధిగా నీరు అందించాలనే సంకల్పంతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదులపై అలసత్వమొద్దు

- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

నవతెలంగాణ- వనపర్తి

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించటంలో అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భూసేకరణ చీర్ల వెంకటేశ్వర్లు తో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఈరోజు మొత్తం 58 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. పెద్దగూడెం గ్రామానికి చెందిన బీచుపల్లి తన దివ్యాంగుడు అయిన కుమారుడు యాదగిరికి మూడు చక్రాల వాహనం ఇవ్వాల్సిందిగా అభ్యర్థించగా వెంటనే జిల్లా సంక్షేమ శాఖ ద్వారా ట్రై సైకిల్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వెబ్ ఎక్స్ ద్వారా తహశీల్దార్లు, ఎంపిడిఓ లు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

వనపర్తి జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి హాల్ నుంచి జిల్లా అధికారులతో పాటు వెబ్ ఎక్స్ ద్వారా తాహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎడతెరపి లేని వర్షాలు కురుస్తున్నాయని, రానున్న రెండు మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించినందున ఎక్కడా ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో పాతబడ్డ మిద్దెలు, శిధిలావస్థకు చేరుకున్న ఇండ్లను గుర్తించి వెంటనే అందులో నివసిస్తున్న కుటుంబాలను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. మురుగు కాలువలు శుభ్రం చేయించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, ఈగలు, దోమలు వ్యాప్తి చెంది అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉంటుందని పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎక్కడైనా పంట నష్టం జరిగితే వెంటనే నివేదిక సిద్ధం చేసి పంపించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సమస్య లేకుండా చూసుకోవాలని, పాతబడి కుంగిపోయిన విద్యుత్ స్తంభాలు ఉంటే వెంటనే మార్చాలని, వైర్లు కిందికి వేలాడకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా పెద్ద సమస్య ఉత్పన్నమైతే వెంటనే తనకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ యం. నగేష్, జిల్లా అధికారులు, వెబ్ ఎక్స్ ద్వారా తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి

అమ్మ ఆదర్శ పాఠశాల పనులు త్వరగా పూర్తి చేయాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. సోమవారం ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా విద్యా శాఖ అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు చాలా పాఠశాలలు పూర్తయ్యాయని, కొన్ని పాఠశాలలు మాత్రమే మిగిలిపోయాయన్నారు. మిగిలిన వాటిని నెలాఖరులోగా పూర్తిచేయాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఇంజనీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

టీచర్ల కొరతపై ఎమ్మెల్యే ఆగ్రహం



నాగల్ కదుమూరు పాఠశాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అమరచింత: అమరచింత మండల పరిధిలోని నాగల్ కదుమూరులోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతపై ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నర్వ మండలంలోని నాగిరెడ్డిపల్లెలో ఆర్టీసీ బస్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరయ్యారు. అనంతరం నాగల్‌కదుమూరుకు చెందిన కాంగ్రెస్ నాయకుల కోరిక మేరకు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 99 మంది విద్యార్థులకు గాను ఇద్దరే టీచర్లు ఉన్నారని గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు వివరించారు. వెంటనే ఆయన జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారికి ఫోను ద్వారా నాగల కదుమూరులోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న ఐదు పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, నాయకులు మహమ్మద్ కౌసర్, ఎం వెంకటేశ్వర్ రెడ్డి, ఏపీ. వెంకటేష్, ఆంజనేయులు, రామకృష్ణ పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మదనాపురం ఎస్సై శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ - మదనాపురం



ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటంతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మదనాపురం ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రైతులు పొలానికి వెళ్ళినప్పుడు విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లో ముట్టుకోవద్దని,సెల్ ఫోన్లు మాట్లాడవద్దన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు, చెరువుల వద్దకు వెళ్ళి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దన్నారు. ఉరుములు ఉరిమినప్పుడు పిడుగుపాటు పడే ప్రమాదం ఉంటాయని, చెట్ల కింద నిలబడకూడదని గుర్తు చేశారు. వాహ నాలు వర్షంలో స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందువల్ల పరిమిత వేగంతో వెళ్లాల ని వాహనదారులకు సూచించారు. పాత ఇండ్లలో, మట్టి మిద్దెలో ముసురు వర్షాలకు నిద్రించొదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ సిబ్బంది సహాయం తీసుకోవాలని సూచించారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల ధర్నా

నవతెలంగాణ- వనపర్తి

జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు తమ సమస్యలను పరిష్కరించాలంటూ సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ముందుగా తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభు త్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణ నుంచి వర్షం కురు స్తున్నా లెక్క చేయకుండా భారీ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే పర్సనల్ అసిస్టెంట్ శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ పి.మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు గౌడ్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేఘారెడ్డితో ఫోన్లో మాట్లాడగా మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేస్తామన్న ఒప్పందాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ అంగన్‌వాడీ టీచర్‌కు రూ.2లక్షలు, హెల్పర్‌కు రూ.లక్ష ఇవ్వాలని, చివరి జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలని, వాలంటరీ రిటైర్మెంట్ స్కీం అమలు చేయా లన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షు డు ఎం. రాజు మాట్లాడుతూ అంగన్వాడీలకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి చెల్లించాలన్నారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శారద, జిల్లా కార్యదర్శి బి .నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు బి .కవిత మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ఆరోగ్య లక్ష్మి మెనూ చార్జీలు పెంచాలని, పిల్లలకు ఒక్కొక్కరికి ఐదు రూపాయలు, గర్భిణీలు బాలింతలకు పది రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ అంగన్వాడీలకు గుదిబండ లాగా మారిన జీవో నెంబర్ 14 రద్దు చేయాలన్నారు. ధర్నాలో పాల్గొన్న అంగన్‌వాడీలకు పెబ్బేరు సీడీపీవో మెమోలు ఇస్తుందని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి, పెబ్బేరు, ఆత్మకూరు ప్రాజెక్టుల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, డి. కురు మయ్య, నాయకులు మద్దిలేటి, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కోశాధికారి రాధా, నాయకులు వెంకటేశ్వరమ్మ, రమాదేవి, భాగ్యలక్ష్మి, వనపర్తి ప్రాజెక్టు కార్యదర్శి సుమతి, విజయ, అరుణ ,సంధ్యా రాణి ,నాగేంద్రమ్మ, వెంకట ేశ్వర మ్మ, ఇందిరా, విజయలక్ష్మి, ఈశ్వ రమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, సీఐటీయూ నాయకులు

జిల్లా ఎస్పీ గిరిధర్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ- వనపర్తి



వనపర్తి జిల్లా ఎస్పీగా రావుల గిరిధర్ సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ, చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరి ష్కరిస్తూ, వారి భద్రత, రక్షణే ప్రధాన ధ్యేయంగా పని చేస్తూ, భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ ఉంటుందన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పడకుండా, చట్ట వ్యతిరేక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ జిల్లాలోని పోలీస్ అధికారులను ఆదేశించారు.

గ్రీవెన్స్ డే ఫిర్యాదుల పరిశీలన

గ్రీవెన్స్‌డే సందర్భంగా వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ ఆర్.గిరిధర్ పరిశీలించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సోమవారం ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన మొదటగా ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారిని ఆఫీసుకు పిలిపించి మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయ డం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూస్తామని తెలిపారు. మొత్తం 5 ఫిర్యాదులు వచ్చాయని, అందులో నాలుగు ఫిర్యాదులు భూమికి సంబంధించినవి కాగా మరొకటి సాధారణ ఫిర్యాదు అందిందని తెలిపారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ- వనపర్తి

విదేశాల్లో విద్య అభ్యసించేందుకు సీఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకం ద్వారా ప్రభుత్వ ప్రోత్సాహకారంగా ఉపకార వేతనాల కోసం క్రైస్తవ, మైనారిటీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర క్రిస్టియన్, మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎస్ పద్మావతి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు జూలై 8వ తేదీ నుంచి ఆగస్టు 7వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సీఎం ఓవర్సీస్ మైనారిటీ విద్యార్థులు 01-01-2024 నుంచి 31-07-2024 వరకు విదేశీ విద్యాలయాల్లో అడ్మిషన్ అయి ఉండాలన్నారు. విద్యార్థుల కుటుంబాల వార్షిక ఆదాయం రూ.5 లక్షల లోపు ఉండాలన్నారు. ఎంపికైన విద్యార్థులకు రూ.20 లక్షల స్కాలర్షిప్ తో పాటు విమాన ప్రయాణ ఖర్చులకోసం రూ.60 వేలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసిన తర్వాత తమ హార్డ్ కాపీలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు.

విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు వీడ్కోలు



నవతెలంగాణ- కోడేరు

మండల కేంద్రంలోని హరిజనవాడ పాఠశాలలో గత పది సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా పనిచేసిన శ్రీలత, స్వామి అనే ఉపాధ్యాయులు ఇటీవలే బదిలీపై ఇతర పాఠశాలలకు వెళుతుండడంతో ఆ పాఠశాల విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. పదేళ్లుగా పాఠశాలలోని విద్యార్థులతో కలిసిమెలిసి సొంత బిడ్డలుగా చూసుకున్న ఉపాధ్యా యులు తమకు దూరం అవుతుం డడంతో బాధను తట్టుకోలేక ఆ పాఠ శాల విద్యార్థులు భావోద్వేగాలకు గురై కన్నీటి పర్యంత మయ్యారు. మా పాఠశాలలోనే ఉండాలంటూ మమ్మల్ని విడిచి వెళ్లొద్ద ంటూ విద్యార్థులు కన్నీటి పర్యంతం అవుతుండడంతో విద్యార్థులకు నచ్చ జెప్పి ఉపాధ్యాయులు విద్యార్థులను బుజ్జగించి ఉపాధ్యాయులు కూడా భావోద్వేగాల కు గురై మీ నుండి మేము ఎక్కడికి వెళ్లలేమంటూ మీకు ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉంటామని విద్యార్థులను ఓదార్చారు.

28న ఐలమ్మ నూతన విగ్రహ ఆవిష్కరణ



నవ తెలంగాణ- వంగూరు

ఈనెల 28న ఐలమ్మ నూతన విగ్రహ ఆవిష్కరణకు రావాలని అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ కు తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు అంకు సురేందర్ మేకల కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరనారి ఐలమ్మ ఎన్నో పోరాటాలు చేయడంతో బడుగు బలహీన వర్గాల వారికి ఎంతో లబ్ధి పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో భోజరాజు కాశీనాథం పుష్పాలరవీందర్ అంకు వెంకటయ్య మరియు ప్రజాసంఘాల నాయకులు సుర్వి బాలయ్య తదితరులు ఉన్నారు.

ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి :ఎమ్మెల్యే



నవ తెలంగాణ- అచ్చంపేట

మున్సిపాలిటీ పరిధిలో నివాసం ఉంటుందా ప్రజల ఆరోగ్యం పట్ల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. సోమవారం మున్సిపల్ కౌన్సిలింగ్ సమావేశం నిర్వహించారు ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని పట్టణంలోని డ్రైనేజ్ కాలువల మురుగునీరు రోడ్లపై పారకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, తాగునీరు కలుషితం కాకుండా, విద్యుత్తు సరఫరాలో అంతరాయం, రహదారులపై నీరు నిలవడం, రోడ్లపై గుంతలు, మ్యాన్‌హోళ్ల మరమ్మతులు, డ్రైనేజ్ పూడికతీత, ఇతరత్రా సమస్యలు ఉత్పన్నంకాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.. సమావేశంలో మునిసిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు,కమిషనర్ శ్యాంసుందర్, కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

' అమ్మ మాట అంగన్వాడి బాట '

నవతెలంగాణ - బల్మూరు

అంగన్వాడీ కేంద్రాలలో ఇటీవల ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బల్మూరు ప్రాజెక్టు సీడీపీఓ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే కార్యక్రమాలు అందించే పౌష్టిక ఆహారంతో పాటు ప్రీ స్కూలు నిర్వహణ సక్రమంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల పిల్లలచే ప్లాకార్డులు ప్రదర్శిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించి అలరించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బల్మూరు గ్రామంలో 5 అంగన్వాడి సెంటర్ల పరిధిలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి బాట.. బంగారు బాట, అంగన్వాడి బడి.. అమ్మఒడి, లాంటి నినాదాలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మీ సూపర్వైజర్లు నిర్మల, విజయలక్ష్మి అంగన్వాడి టీచర్లు జయప్రద, భాగ్య, నీలాబాయి, శ్రీదేవి, సునీత మరియు పిల్లలు పెద్దలు పాల్గొన్నారు.

కుల మతాలకు అతీతంగా మొహర్రం



నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో గత కొన్ని రోజులుగా మతాలకతీతంగా పీర్ల పండుగను ఘనంగా నిర్వహిస్తున్నారు. కొన్ని కొన్ని గ్రామాలలో ముస్లిం కుటుంబాలు లేకపోయినా అక్కడ ఉన్నటువంటి స్థానిక హిందువులు పీర్ల పండుగను జరుపుకుంటున్నారు. ఇస్లామిక్ గ్రంథాల ఆధారంగా ముస్లింలు ఇస్లాం క్యాలెండర్ ఆధారంగా మొదటి మాసాని మొహరంగా వారు భావిస్తారు. క్రీస్తుశకం 680లో ముయా మియా సైన్యంతో జరిగిన కర్బల్లా యుద్ధంలో హుస్సేన్ అతని బంధువులు అందరూ చంపబడ్డారని ఇస్లాం గ్రంథాలు చెబుతున్నాయి. వారు త్యాగానికి ప్రతీకగా ముస్లింలు మొహరం వేడుకలను నిర్వహిస్తారని పురాతన గ్రంథాలు తెలియజేస్తున్నాయి.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు హాజరత్, ఈముమ్, హుస్సేన్ లను తలచుకుంటూ ఉంటారు. ఇస్లాం గ్రంథాల ప్రకారం పీరు అంటే గురువు లేదా ఆధ్యాత్మిక గురువుగా ముస్లిం సోదరులు భావిస్తారు.

ఊరుకొండ : ఊరుకొండ మండల కేంద్రంలో పాటు ఊరుకొండ పేట, జకినాలపల్లి, రాచాలపల్లి, మాదారం, గుడి గాని పల్లి, రేవల్లి, రాంరెడ్డి పల్లి, జగబోయిన్ పల్లి తదితర గ్రామాల్లో మోహరం సంబరాలు అత్యంత భక్తి శుద్ధతో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం మొహరం సంబరాల్లో భాగంగా పీర్లను గ్రామంలోని వాడ వాడ తిరుగుతూ దీవెనలు కుమ్మరించారు. ఆయా గ్రామాల్లోని అలావ్ ల వద్ద కుల మత బేద తారతమ్యం లేకుండా చిన్న పెద్ద అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరు ఆనందోత్సవాలతో పాటలు పాడుతూ ఆలావ్ ఆడారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ముస్లిం కుల పెద్దలు, ప్రజలు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

తిర్నాంపల్లిలో మెడికల్ క్యాంపు

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని తీర్నాంపల్లి గ్రామంలో చెంచు కుటుంబాలు విష జ్వరాల బారినపడిన పట్టించుకోవడంలేదని ప్రజా సంఘాలు గుర్తించి వైద్య శిబిరం కోరగా వెంటనే స్పందించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రోహిత్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం తీర్రాంపల్లి గ్రామంలో జ్వరం వచ్చిన చెంచు కుటుంబాలకు వైద్య పరీక్షలు నిర్వహించి రోగాలకు సంబంధించిన మందులను అందజేసినట్లు డాక్టర్ రోహిత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జి భాగ్యమ్మ, ఏఎన్ఎం నాగమణి ఆశా వర్కర్ రేణుక, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులకు పరిష్కారం చూపాలి : కలెక్టర్



నవ తెలంగాణ - కందనూలు

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కారం చూపాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు తోకలిసి ఆయన ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజావాణి ఆయా శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా వెనువెంటనే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఫిర్యాదులను పరిష్కరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు.పరిష్కారం కాని వాటికి ఉన్నతాధికారులకు లేదా సంబంధిత వ్యక్తికి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. సోమవారం నిర్వహించి ప్రజావాణి కార్యక్రమానికి 49 ఫిర్యాదులు వచ్చినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆగ్రో గ్రోమోర్ దుకాణాలను కలెక్టర్ తనిఖీ



నవ తెలంగాణ -కంద నూలు

నాగర్ కర్నూల్ మండలం పరిధిలోని దేశిఇటిక్యాల గ్రామ పరిధిలో ఉన్న పంట పొలాల్లో వేసిన పత్తి, వరి పంటల సాగు చేస్తున్నా రైతులు నాగయ్య, రాములు, శేఖర్ రెడ్డిలతో కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడి పంటలను పరిశీలించారు.రైతులకు ఎన్ని ఎకరాల పొలంలో ఏ పంటలను సాగు చేస్తున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పంటలకు కావలసిన సాగునీటి సరఫరా, ఎరువులు, విత్తనాల పేర్ల వివరాలను కనుక్కున్నారు. గ్రామంలో మండలంలో ఎన్ని ఎకరాల విస్తీర్ణంలో ఏఏ పంటలు సాగు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాగర్‌కర్నూల్ పట్టణంలోని శ్రీనివాస,ఆగ్రో గ్రోమోర్ విత్తనాల దుకాణాలను కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.విత్తనాల, యూరియా స్టాక్ రిజిస్టర్లను రైతుల వారిగా విక్రయించిన విత్తనాలు యూరియా రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో ఎక్కువగా వినియోగించే యూకే పత్తి రకం విత్తనాలను కలెక్టర్ పరిశీలించారు. రైతులకు కావాల్సిన ఎరువులు విత్తనాలు స్టాక్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, నాగర్ కర్నూల్ డివిజనల్ వ్యవసాయ అధికారి రమేష్ బాబు, నాగర్ కర్నూల్ మండల వ్యవసాయ అధికారి నర్మద కలెక్టర్ వెంట ఉన్నారు.

అంగన్వాడీ టీచర్లు సమస్యలు పరిష్కరించకపోతే ప్రజాభవన్ ను ముట్టడిస్తాం

- ఎమ్మెల్యే ఇల్లు ముట్టడించిన అంగన్వాడీ టీచర్లు ఆయాలు
- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు

నవతెలంగాణ కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లు ఆయాలు తమకు రిటర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని పెన్షన్ 5000 చెల్లించాలని జీవో నెంబర్ 10 రద్దు చేయాలని ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే లేకపోవడంతో అతని అనుచరులకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ గత వారం రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 65 సంవత్సరాలు దాటిన అంగన్వాడి టీచర్లను హెల్పర్లను తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చి ఇంటికి పొమ్మని చెప్పడం వారి కష్టాన్ని వారి శ్రమను దోచుకోవడమేనని ఆయన అన్నారు. 45 సంవత్సరాలుగా అంగన్వాడీ వ్యవస్థకు సేవలు అందించి కేవలం లక్ష రూపాయలు 50,000 బెనిఫిట్స్ ఇచ్చి ఇంటికి పొమ్మని చెప్పడం సరైన నిర్ణయం కాదని ఆ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షలు లక్ష రూపాయలు ఆయాలకు 5000 పెన్షన్ చెల్లించాలని జీవో నెంబర్ 10 ని వెంటనే రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పై సమస్యల పరిష్కారం కోసం ఈనెల 19న చలో ప్రజా భవన్ కు పిలుపునిచ్చామని ఆయన అన్నారు చలో ప్రజాభవన్ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్లు ఆయాలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య ఐద్వా జిల్లా కార్యదర్శి గీత అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రకళ సుచిత్ర రజియా విజయలక్ష్మి వెంకటమ్మ సువర్ణ వసంత ప్రభావతి కృష్ణవేణి అంజనమ్మ సుగుణమ్మ కృష్ణవేణి అలివేల కౌసల్య భారతి అనురాధ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



కందనూలులో ఎమ్మెల్యే ఇంటి ముందు నిరసన

కల్వకుర్తి :ఎన్నికల సమయంలో అంగన్వాడి ఉద్యోగులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు అంజనేయులు డిమాండ్ చేశారు. అంగన్వాడి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల ముందు అంగన్వాడీ ఉద్యోగులు దాదాపు 25 రోజులపాటు సమ్మె చేశారని ఆ సమయంలో ఆ సమయంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు. 25 రోజుల సమ్మె వేతనం చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటివరకు ఆ డబ్బులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 65 సంవత్సరాలు నిండిన అంగన్వాడీ ఉద్యోగులకు కేవలం 50 వేల రూపాయలు ఇచ్చి ఇంటికి పంపిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన అవినీతిపత్రం మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్కు అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ,నాయకులు శివరాములు, వెంకటయ్య, అంగన్వాడీ ఉద్యోగులు అలివేల,శిరీష, సుచరిత, లక్ష్మమ్మ, స్వప్న, లక్ష్మీ పాల్గొన్నారు.

అచ్చంపేట : గత ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం అచ్చంపేట పట్టణంలో అంగన్వాడీ టీచర్లు ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతమ్మ మాట్లాడారు. జీవో నెంబర్ 10 నీ రద్దు చేయాలని, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ పెన్షన్ పెంచుతూ వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవోలు ఇవ్వాలన్నారు. 24 రోజుల సమ్మె సందర్భంగా సమ్మె హామీలన్నీటిని అమలు చేయాలాన్నారు.మేనిఫెస్టోలో 18 వేల రూపాయలు వేతనాలు పెంచుతామని పిఎఫ్ఎస్ సౌకర్యాలు కల్పిస్తామని హామీలు ఇచ్చారు అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వాల హామీలు నెరవేర్చకపోగా వ్యతిరేక విధానాలను వేగవంతం చేయడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తీవ్ర ఆందోళన గురవుతున్నారు కార్యక్రమంలో నాయకులు చింతల నాగరాజు, మాగాని ప్రశాంత్, నిర్మల, మంజుల, రజిత, సాయిధమ్మ పాల్గొన్నారు.



కల్వకుర్తిలో వినతి పత్రం అందజేత



అచ్చంపేటలో ర్యాలీ..

బీసీ రిజర్వేషన్లు ప్రకటించాల్సిందే!

- బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి

నవ తెలంగాణ కందనూలు

మన భారతదేశంలో ఉన్న దాదాపు 2600ల బీసీ కులాల్లో స్వాతంత్రం వచ్చిన ఈ 78 సంవత్సరాలలో కేవలం 65 కులాలు మాత్రమే పార్లమెంటు,అసెంబ్లీలో అడుగుపెట్టాయి.విచిత్రంగా దేశ జనాభాలో బీసీలు 56శాతంకి పైగా ఉన్నప్పటికీ పార్లమెంటులో బీసీల బలం 15శాతం కూడా లేకపోవడం గమనార్హం అని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం రోజున బీసీ కార్యాలయంలో నాగర్ కర్నూల్ జిల్లా బిసి పొలిటికల్ జేఏసీ అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి ఒక ప్రకటనలో తెలిపారు, మొత్తం దేశంలో 16 రాష్ట్రాల నుంచి ఒక్క బీసీ ఎంపీ కూడా లేకపోవడం సిగ్గుచేటన్నారు. 1శాతం జనాభా గల ఉన్నత వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లు, దేశ సంపదలో 85.90శాతం వీరి చేతుల్లోనే ఉంది. 56శాతం జనాభా గల బీసీల చేతిలో మాత్రం 5 శాతం కూడా లేదు. ప్రధాన పార్టీలు మొదటి నుంచి వెనుకబడిన తరగతుల కోసం కొన్ని సంక్షేమ పథకాలు ఇవ్వడం. విద్యా, ఉద్యోగాలలో పోటాపోటి రిజర్వేషన్లు కల్పించడం, ఇలాంటి జిమ్మిక్కులు 56శాతం ఉన్న బీసీల వెనుక బటుతనాన్ని కానీ, సమస్యలను కానీ ఏమాత్రం పరిష్కరించ లేకపోతున్నాయన్నారు. రాజ్యాంగంలో బీసీ కులాల రక్షణకు, అభివృద్ధికి సంబంధించి అనేక ప్రొవిజన్స్, ఆర్టికల్స్ ఉన్నప్పటికీ వాటిని అమలు చేసే ప్రభుత్వాలు తూతూ మంత్రంగా మాటల్లో చెప్పి, చేతిలో చూపించకపోవడం దేనికి సంకేతమో బీసీ నేతలు అందరూ కలిసి ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది అని అన్నారు. అందరూ కలిసి పోరాడాలని నాగర్ కర్నూల్ జిల్లా బీసీ పొలిటికల్ జేఏసి అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి బీసీ సామాజిక వర్గానికి విజ్ఞప్తి చేశారు.

నేడు కంటి ఆస్పత్రి బస్సు సర్వీస్ ప్రారంభం

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ బస్ స్టేషన్ నుండి తూడుకుర్తి, ఎల్.వి ప్రసాద్ కంటి ఆస్పత్రి సాకలపల్లి మీదుగా వనపర్తి వరకు నూతన బస్సు ప్రారంభోత్సవానికి నాగర్ కర్నూల్ గౌరవ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి చే మంగళ వారము ఉదయం తొమ్మిది గంటలకు నాగర్ కర్నూల్ బస్టాండు నందు ప్రారంభించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో దామోదర్ రెడ్డి గౌరవ ఎమ్మెల్సీ నాగర్ కర్నూల్, రీజనల్ మేనేజర్ వి. శ్రీదేవి ,డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆపరేషన్స్ ఎల్ .లక్ష్మీధర్మా,నాగర్‌కర్నూల్ డిపో మేనేజర్‌టి దేవరాజు,ఆర్టీసీ అధికారులు, సూపర్వైజర్లు,ఆర్టీసీ ఉద్యోగులు వెల్ఫేర్ కమిటీ మెంబర్లు పాల్గొనున్నట్టు తెలిపారు.

మారేడు మాన్ దీన్నే గ్రామాన్ని నీటిపారుదల శాఖ అధికారులు సందర్శన

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరది లోని పలు గ్రామాలలో సాగునీటి సమస్య ఉందని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, జెడ్పిటిసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ మండల రైతులు రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించి 20 రోజుల క్రితం భారీ నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల తో మండలంలోని పెద్ద కార్పాముల రైతు వేదికలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రైతుల సమస్యలను తెలపగా ఆయన అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వీటిని యుద్ధ ప్రాతిపదికన సాగునీటి సమస్యను తీర్చాలని వారిని ఆదేశించడం జరిగింది. ఇందులో భాగంగా సోమవారం మండల పరిధిలోని మారేడుమాన్ దీన్నే గ్రామంలో సాగునీటి అధికారులు వచ్చి కాలువల పై, కెనాళ్ల పై సర్వేను నిర్వహించినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల చంద్రయ్య యాదవ్ తెలిపారు.కార్యక్రమంలో గ్రామ రైతులు మాజీ వార్డు సభ్యులు దాసర్లశివయ్య,రాములు,సతీష్,అంజి ,దస్తగిరి యాదవ్ పాల్గొన్నారు.

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివారెడ్డిని సన్మానం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివారెడ్డిని తెలంగాణ ప్రభుత్వం నియమించగా పెద్దకొత్తపల్లి యూత్ కాంగ్రెస్ నాయకులు గచ్చిబౌలిలోని సాట్స్ కార్యాలయంలో శివారెడ్డిని కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ తాలూకా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి ఉదయ్ కుమార్ యాదవ్. పెద్దకొత్తపల్లి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కులం రసూల్.పెద్దకొత్తపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పడాల నాగబాబు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ నాగర్ కర్నూల్ రూరల్

వ్యవస్థాపకులు మంచి కట్ల అనిల్ కుమార్ ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జి మిద్దె శివప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్,ఎస్పీ లకు సమాచార హక్కు చట్టం 2005. 4/1 బి లోని 17 అంశాలతో కూడిన సమాచార సూచిక బోర్డును ప్రజా చైతన్యం కోసం ఆర్టిఐ కార్యకర్తలకు తెలియని విషయాలనూ చర్చించారు.అదేవిధంగా దిశలో ప్రయాణం సాగిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీసీఆర్ జిల్లా ఇన్చార్జ్ మిద్దె శివప్రసాద్, గడ్డమీది మహేష్, బర్లరాజు, గండ్ల చంద్రయ్య, జనంపల్లి ప్రతాప్ రెడ్డి, రొయ్యల శివాజీ, జల్లి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పామాయిల్ పంటల సాగుతో రైతులకు అధిక లాభాలు

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ -కల్వకుర్తి

పామాయిల్ పంటల సాగుతో రైతులకు అధిక లాభాలు వస్తాయని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి మునిసిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ వ్యవసాయ పొలంలో మేఘ పామాయిల్ ప్లాంటేషన్ లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక పామాయిల్ మొక్క నాటితే నాలుగు సంవత్సరాల తర్వాత కోతకు వస్తుందని, 30 ఏళ్ల పాటు దిగుబడి వచ్చే రైతులు లాభాలు అర్జించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. పామాయిల్ తోటలో అంతర పంటలు సాగు చేసుకోవడానికి అవకాశం సైతం ఉంటుందని అన్నారు. 1993 చట్టం ప్రకారం ఈ పంటను ఎలాంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. ఈ పంట తన్నుధర ప్రభుత్వమే ప్రతినెల నిర్ణయిస్తుందని వివరించారు. ఒక పామాయిల్ మొక్క ధర 190 రూపాయలు ఉన్నప్పటికీ ప్రభుత్వం సబ్సిడీ ద్వారా కేవలం 20 రూపాయలకే పంపిణీ చేస్తున్న అని చెప్పారు. డ్రిప్పు కూడా ఎస్సీ ఎస్టీ రైతులకు 100% ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేస్తుందని అన్నారు. పామాయిల్ పంటల సాగు పై రైతులు దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, జిల్లెల్ల రాములు, దామోదర్ గౌడ్, నాయకులు రామ్ రెడ్డి, గోరేటి శ్రీనివాసులు, రవి, బాలు, పట్టు పరిశ్రమ అధికారి చక్రపాణి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

మూడు సంవత్సరాల పీఎఫ్ డబ్బులు ఇప్పించాలి



నవ తెలంగాణ- నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్ కర్నూల్ జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఏవో చంద్రశేఖర్ కు మూడవ అవుట్సోర్సింగ్ ఏఎన్ఎం లు వినతిపత్రం అందజేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా లెజెండ్ అవుట్సోర్సింగ్ ఏజెన్సీ థర్డ్ ఔట్సోర్సింగ్ ఏఎన్ఎం లను కాంటాక్ట్ రామకృష్ణారెడ్డి తీసుకోవడం జరిగిందని తెలిపారు.ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ మాట్లాడుతూ, ఔట్సోర్సింగ్ ఏఎన్ఎం లను 2001 డిసెంబర్ 7 న జేమ్స్ చేసుకోవడం జరిగిందన్నారు. నేటి వరకు జీతాలు ప్రతి నెల ఇవ్వకుండా నాన్న ఇబ్బందులు పెడుతూ ఇష్టం వచ్చినప్పుడు జీతాలు వేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మూడు, నాలుగు నెలల జీతాలు, మూడు సంవత్సరాల నుండి పీఎఫ్ డబ్బులు ఇవ్వడం లేదన్నారు. లెజెండ్ ఔట్సోర్సింగ్ ఏజెన్సీ కాంట్రాక్టర్ రామకృష్ణారెడ్డి పై అధికారులు చర్యలు తీసుకొని మూడవ ఔట్సోర్సింగ్ ఏఎన్ఎం లకు నెల నెల జీతాలు ఇచ్చే విధంగా పిఎఫ్ డబ్బులు వెంటనే వారి కౌంట్లో వేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఔట్సోర్సింగ్ కలుపుకొని ఉద్యమాలు ఉధృతం చేస్తామని మారేడు శివశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాగ శ్రీనివాసులు, ఔట్సోర్సింగ్ ఏఎన్ఎం లు పద్మ సరిత, భాగ్యమ్మ శ్రీలత, విజయ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 15 ఫిర్యాదులు

నవతెలంగాణ -నాగర్ కర్నూల్ రూరల్

నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 15 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 1) సమస్య పట్ల న్యాయం కోసం-05. 2) భూమి పంచాయతీలు-09. 3) భార్యాభర్తల మధ్య గొడవ-01. పై సమస్యల సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను సూచిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

"ఛలో సెక్రటేరియట్ ముట్టడి" ఉద్రిక్తత.

- పలువురి విద్యార్థి నాయకుల అరెస్ట్.

నవతెలంగాణ కందనూలు

ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శుల మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్, నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ ఉపాధ్యక్షులు నరేష్ జిల్లా నాయకులు నితిన్ స్టీఫెన్ వీరిని అక్రమంగా అరెస్టు చేశారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండు చేస్తూ "ఛలో సెక్రటేరియట్" కార్యక్రమాన్ని నిర్వహించగా పోలీసులు బిఆర్కే భవన్ వద్ద అడ్డుకోగా విద్యార్థి నాయకులకు, పోలీసులకు తీవ్ర తోపులాట జరిగింది. అనంతరం అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్ లకు తరలించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బకాయిలు గత 3 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొత్తం బకాయిలు ఒకేసారి విడుదల చేస్తామని చెప్పి ఇప్పటికీ విడుదల చేయక పోవడం సరికాదన్నారు వెంటనే స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి బలుమల ప్రేమ్ కుమార్, రాష్ట్ర ఆఫీస్ బేరర్లు ఇటిక్యాల రామకృష్ణ, గ్యార నరేష్, రఘురామ్, నాగజ్యోతి, సొతుకు ప్రవీణ్, రాజు, రాష్ట్ర నాయకులు చైతన్య యాదవ్, శివ,మచ్చ రమేష్, రామరపు వెంకటేష్, అన్వర్, వంశీ, మడుపల్లి లక్ష్మణ్ ,బాషబోయిన సంతోష్ ,మురళి, అంజి , హరీష్ ,నరేష్, శరత్, పార్థసారథి, జోసెఫ్, ప్రీతమ్, కైలాష్, రామగళ్ళ నరేష్, అరుణ్ , రాము, సాగర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ 4
నారాయణపేట
మంగళవారం | జులై 16, 2024 | www.navatelangana.com

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- డీఎస్పీ ఎన్. లింగయ్య



నవ తెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో సోమవారం డీఎస్పీ ఎన్. లింగయ్య ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి మొత్తం 7 ఫిర్యాదులు వచ్చినట్లు డీఎస్పీ తెలిపారు. వచ్చిన ఫిర్యాదులను డీఎస్పీ పరిశీలించి చట్ట ప్రకారం పరిష్కరించాలని సంబంధిత పోలీస్ స్టేషన్ సిఐ, ఎస్ఐ లకు సూచించారు. భూములకు సంబంధించిన ఎలాంటి ఫిర్యాదులు ఉన్న సామరస్యంగా లేదా కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని, క్షణికా వేషానికి లోనై గొడవలు పడరాదని ఫిర్యాదు దారులకు సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికాకుండా జాగ్రత్త పడాలని కోరారు. ఒకవేళ సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలి, లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని అన్నారు.

ముసురు వర్షాల పట్ల ..
ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డీఎస్పీ

నవ తెలంగాణ - నారాయణపేట

గత రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్న ముసురు వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ ఎన్. లింగయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మట్టి మిద్దెలు, గుడిసెలు ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరారు. నిరంతరం వర్షాలు కురుస్తు న్నందున పోలీస్ అధికారులు, సిబ్బంది అప్ర మత్తంగా ఉండాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన డయల్ 100 కు ఫోన్ చేస్తే తక్షణమే స్పందించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పిల్లలు సరదా కోసం చెరువులు, కుం టలు, కాలువలు, కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో ఉన్నవారు ఈత కొట్టడానికి సెల్ఫీలు దిగడానికి వెళ్లరాదని ప్రజలను కోరారు. పిల్లలను జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులను కోరారు. వాహనదారులు రోడ్లపై వెళ్లే టప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వర్షాలు కురుస్తున్నందున రోడ్డు ప్రమాదాలు అవకాశం ఎక్కువగా ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని సూచించారు.

సీసీ కెమెరాలతో..
నేరాలను అదుపు చేయవచ్చు : డీఎస్పీ





మక్తల్ : సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే నేరాలను అదుపు చేయవచ్చని డీఎస్పీ ఎస్.లింగయ్య సూచించారు. సోమవారం మక్తల్ మండలంలోని మంతన్ గోడ్ గ్రామంలో గ్రామ పెద్దల సహకారంతో 12 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎస్పీ ఎస్.లింగయ్య హాజరై ప్రారంభించి మాట్లాడుతూ మంతన్ గోడ్ గ్రామ పెద్దలు, గ్రామ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నందుకు అందుకు సహకరించిన ప్రతి ఒక్కరిని, విలేజ్ పోలీస్ ఆఫీసర్ అశోక్ ను డీఎస్పీ అభినందించారు. ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని మిగతా గ్రామాలలో కూడా ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పజలను కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. ఒకవేళ దొంగతనం జరిగినా సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవచ్చని చెప్పారు. సీసీ కెమెరాల ద్వారా ఎన్నో నేరాలు అరికట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా అన్ని గ్రామాలలో,పట్టణాల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేసే విధంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కృషి చేస్తున్నామని చెప్పారు. సీసీ కెమెరాల ద్వారా ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని, ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నేరాలను అదుపు చేయడం, అసాంఘిక కార్యకలాపాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించి పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఎన్నో దొంగతనాలు, హత్యలు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకొని కేసులు చేధించడం జరిగిందని అన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానంగా పని చేస్తుందని, సీసీ కెమెరాల ప్రాధాన్యాన్ని గుర్తించాలని కోరారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోని గ్రామాల్లో ప్రదాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు దాతలు ముందుకు రావాలని, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మక్తల్ సీఐ చంద్ర శేఖర్,యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి, గ్రామ పెద్దలు మాజీ జెడ్పి చైర్ పర్సన్ వనజ ఆంజనేయులు గౌడ్, మాజీ ఎంపిటిసి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్, మాజీ ఉపసర్పంచ్ క్రిష్ణయ్య గౌడ్, రాజేందర్ గౌడ్, సుదర్శన్ గౌడ్, వెంకట్ రాములు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పీర్ల సవారీ



నవ తెలంగాణ - ఊట్కూర్

మండలంలోని చిన్న పొర్ల గ్రామంలో ఇమామే కాశిం పీర్ల సవారీని సోమవారం ఘనంగా నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా పీర్ల ముందు ఆడుతూ .. పాడుతూ అలై బలై ఆడారు. గ్రామంలోని 4 పీర్ల పీర్ల మజీద్ నుంచి పీర్లను సోమవారం తెల్లవారుజామున నుంచి మధ్యాహ్నం వరకు ఊరే గించారు. అనైతి ప్రకారం మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామంలో ఇమామే కాశిం పీర్లు చిన్న పొర్ల గ్రామానికి పీర్లు వస్తాయి చిన్న పొర్ల గ్రామ పీర్లు ఎడవల్లి గ్రామాల పీ ర్లు ఒకరు కలిసేటప్పుడు భక్తులు అధిక సంఖ్యల లో హాజరై తిలకిస్తారు.

త్వరగా ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- అదనపు (రెవెన్యూ) కలెక్టర్ అశోక్ కుమార్



నవతెలంగాణ - నారాయణపేట

ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్(రెవెన్యూ) అశోక్ కుమార్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో ప్రజావాణి ఫిర్యాదులను అదనపు (రెవెన్యూ) కలెక్టర్ అశోక్ కుమార్ స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరి ంచాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి లో పింఛన్, భూ సమస్యలకు సంబంధించినవి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కారం చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.వో నర్సింగ్ రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రిటైర్మెంట్ బెనిఫిట్‌ను పెంచి అమలు చేయాలి

- యూనియన్ గౌరవాధ్యక్షులు జీ. వెంకట్రాంరెడ్డి

నవ తెలంగాణ - మక్తల్

రిటైర్మెంట్ బెనిఫిట్‌ను పెంచి అమలు చేయాలని యూనియన్ గౌరవాధ్యక్షులు జీ. వెంకట్రాంరెడ్డి కోరారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్రంలోని ఎమ్మెల్యేల ఇళ్ల ముందు ధర్నా కార్యక్రమం జరపాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నుంచి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఇంటి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ తమ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం మీ సమస్యలు ముఖ్యమంత్రి మంత్రి మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జీ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 24 రోజులు సమ్మె చేసి సాధించుకున్న డిమాండ్లను ఈ ప్రభుత్వం పరిష్కారం చేయాలని, టీచర్ల రిటైర్మెంట్ బెనిఫిట్ 2 లక్షలు హెల్పర్లకు 1, ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్ విషయంలో గత విధానాన్ని కొనసాగించాలని కోరారు. అంగన్వాడీలకు కనీస వేతనం పీఎఫ్ , ఈఎస్ఐ అమలు పెన్షన్ ప్రమాద బీమా తదితర డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పీ ఆంజనేయులు మాట్లాడుతూ అంగన్వాడీలు ఐక్యంగా పోరాడాలని మన సమస్యలు పరిష్కారం కి పోరాటమే శరణ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సి ఆర్ గోవింద్ రాజ్ మాట్లాడుతూ గత 30,40 ఏళ్లుగా పనిచేస్తున్న అంగన్వాడీలకు కనీస వేతనం, సమ్మెలో సాధించుకున్న హక్కులు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మంజుల, ప్రాజెక్టు అధ్యక్షురాలు డీ. విజయలక్ష్మి, రాధిక, ఎస్ భాగ్యలక్ష్మి, యశోద, పంచలింగాల లక్ష్మి, మన్నెమ్మ,రామేశ్వరి ఎం జయమ్మ, విజయలక్ష్మి,భాగ్యమ్మ మాగనూరు సెక్టార్ ప్రసన్న, శివకుమారి, శోభ కృష్ణ సెక్టార్ మల్లమ్మ,రాగసుధా,ఆయేషా, నర్వ మండలం గిరిజ, జమున, డీవైఎఫ్ఐ నాయకులు నరేష్, బీ. శంకర్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా ..





నవతెలంగాణ - నారాయణపేట

అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని టీచర్లకు రెండు లక్షలు, ఆయాలకు లక్ష రూపాయలు ఇవ్వాలని కోరుతూ సోమవారం జిల్లా కేంద్రం లోని మున్సిపల్ పార్క్ నుంచి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ర్యాలీగా నియోజక వర్గ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి క్యాంప్ కార్యాలయం కు చేరుకొని ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే లేక పోవడంతో పీఏ మాధవరెడ్డి కి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా నాయకులు రాధ, సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ మాట్లాడుతూ అంగన్వాడీలకు తక్షణమే టీచర్ కు రిటైర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షలు, హెల్పర్ల కు లక్ష రూపాయలు ఇవ్వాలని, విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె సందర్భంగా 2 లక్షలు,హెల్పర్స్ కు లక్ష, పెన్షన్స్ సౌకర్యం, విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేసారు. అనంతరం ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయి ఏడు నెలలు గడుస్తున్న అంగన్వాడీల పట్ల కక్షపూరితంగా పాత జీవో 10 ని తీసుకు వచ్చి అతి తక్కువ డబ్బులు ఇచ్చి 65 సంవత్సరాలు దాటిన వారందరిని నిర్దాక్షణ్యంగా జులై 1 నుంచి ఇంటికి పంపాలని నిర్ణయించడం దుర్మార్గమని అన్నారు. అంగన్వాడీలు గత 49 సంవత్సరాల నుంచి సేవలందిస్తున్నారని వారిని ఉట్టి చేతులతో ఇంటికి పంపే కుట్రలు పన్నుతున్నారని, ఇది సబబు కాదన్నారు. అంగన్‌వాడీ ఉద్యోగాలను పర్మినెంటు చేయాలని , కనీసం వేతనం రూ.26 వేలు చెల్లించాలని అన్నారు. 24 రోజుల సమ్మె కాలపు వేతనం అందజేయాలన్నారు. లేనిచో ఈ నెల 19న శిశు సంక్షేమ కమిషనరేట్ కార్యాలయం ముట్టడి స్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, మట్లాడారు. అంగన్‌వాడీలు తమ సమస్యలను పరిష్కరించాలని జూలై 6 నుంచి దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడం సరైంది కాదన్నారు.అంగన్‌వాడీల పోరాటానికి తమ సంపూర్ణ మద్దత్తు ఉంటుందన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, నాయకులు పవన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు చంద్రకళ, అనిత ,నాగజ్యోతి, వసంత బాయి, రాణి, శారద, అనిత, నారాయణమ్మ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- ముదిరాజ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు



నవతెలంగాణ - నారాయణపేట

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు డిమాండ్‌చేశారు. జిల్లా కేంద్రం లోని బారంబావి నుంచి ముదిరాజులు బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ముదిరాజుల కమిటీ పిలుపు మేరకు సోమవారం పట్టణంలోని ముదిరాజ్ లు పురవీధుల గుండా సుభాష్ రోడ్, సెంటర్ చౌక్, పాత బస్టాండ్, సత్యనారాయణ చౌరస్తా, సివిల్ లైన్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు ముదిరాజు జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సరాఫ్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ముదిరాజుల సంఖ్య అధిక మొత్తంలో ఉన్నప్పటికిని ముదిరాజులను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని అన్నారు. నాటి నుంచి నేటి వరకు ముదిరాజ్‌లను ఓటు బ్యాంకుగా మాత్రమే వినియోగించు కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ముదిరాజులను బిసి-డి గ్రూపు నుండి ఏ గ్రూపుకు మారుస్తామని ఎన్నోసార్లు ప్రకటించినను అది అమలు కాలేదని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ముదిరాజ్‌లను బీసీ -డీ నుంచి బీసీ- ఏ కు మారుస్తామని అన్నారు. అది అమలు కాలేదు. గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ముదిరాజ్‌లను బీసీ -డీ నుంచి బీసీ- ఏ గ్రూపులోకి మారుస్తామని ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేశారు. అధికారంలోకి వచ్చి దాదాపు 7 నెలలు అయినా ఇదివరకు అమలు కాలేదన్నారు. ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే జీవో జారీ చేయాలని కోరారు. రాష్ట్రంలో ఒకే ఒక్క ముదిరాజ్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఉన్నారని ముదిరాజ్ లా సంఖ్యాబలాన్ని దృష్టిలో ఉంచుకొని మంత్రివర్గంలో స్థానం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ముదిరాజ్ పట్టణ యూత్ అధ్యక్షులు అపుడే పల్లి రాము మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని అన్నారు.

లేని యెడల రాబోవు కాలంలో ముదిరాజ్‌లు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అనంతరం వివిధ డిమాండ్లతో ఆర్డీఓ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మత్స్యసహకార సొసైటీ జిల్లా అధ్యక్షులు కాంత్ కు మార్, లక్ష్మీకాంత్, ఏ. వెంకట్రాములు దుబాయ్, కోనంగేరి హనుమంతు, బోకుల రాజు, ఆకుల నాగేం దర్, ఆకుల గోపి, బొడెంకోరి తాయప్ప, ఓం ప్రకాష్, ఏ.బాలకృష్ణ, గొడుగు లక్ష్మీనారాయణ పట్టణంలోని వివిధ వార్డు ల నుంచి ముదిరాజ్‌లు పాల్గొన్నారు.



బస్సు ప్రారంభం

నవ తెలంగాణ - ఊట్కూర్ /మక్తల్

మక్తల్ బస్ స్టాప్‌లో మక్తల్ నుంచి ఊట్కూర్ మండలంలోని ఒబ్లాపూర్, పగిడిమర్రి మీదుగా నారాయణపేటకు వెళ్లే బస్ ను మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పచ్చజెండా ఊపీ బస్సులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమస్యలో ఓబ్లాపూర్, పగిడిమరి గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలో బాగంగా రెండు గ్రామాలకు నూతన బస్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ గౌడ్ మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులకు వాకిటి శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి ఓబ్లాపూర్ గ్రామ మండల కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్, ఊట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి , మక్తల్ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - నర్వ

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం నర్వ మండల పరిధిలోని యాంకి, నాగిరెడ్డిపల్లి,పాతర్చేడు, రాయికోడ్ తదితర గ్రామాల విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేక పడుతున్న ఇబ్బందులను గుర్తించి సోమవారం వనపర్తి డిపో కు చెందినఆర్టీసీ బస్సు సర్వీసును ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు.ఆత్మకూరు నుండి అమరచింత,నాగల్ కడ్మూర్ నర్వ, పాతర్ చేడ్ మీదుగా రాయికోడ్ వరకు బస్సును ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఆర్టీసీ అధికారులు, ఆయా గ్రామాలలోని నాయకులతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసి బస్సు సర్వీసును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామానికి బస్సు సదుపాయం కల్పించాలన్నదే మన కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చెన్నయ్య, ఉపాధ్యక్షులు శరన్,పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా నాయకులు కృష్ణారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, యాంకీ వెంకట్ రెడ్డి,అబ్దుల్ ఘనీ, రవికుమార్, జనార్ధన్,యాంకి, నాగిరెడ్డిపల్లి, రాయికోడ్,పాతర్చెడు గ్రామాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





మహిళా ఉద్యోగస్తులను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు

- షీ టీమ్ పోలీసులు



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా పరిధిలో మహిళల పై జరిగే నేరాలు, ఉద్యోగరీత్యా వారు పని చేస్తున్న దగ్గర మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేసిన, లైంగికంగా వేధించిన, సోషల్ మీడియా ద్వారా ఫోటోలను మార్ఫింగ్ చేసి వేధించిన, వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ లో అసభ్యకరంగా మెసేజ్లు చేసిన, మహిళ ఉద్యోగులతో అసభ్యకరంగా ప్రవర్తించిన కఠిన చర్యలు తప్పవని షీ టీమ్ పోలీసులు హెచ్చరించారు. సోమవారం షీటీం పోలీసులు ఉద్యోగస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైన వేధింపులకు గురిచేస్తే అట్టి వ్యక్తుల సమాచారం షీ టీమ్ పోలీసులకు సెల్ 8712670398 కు సమాచారం ఇవ్వాలని షీ టీమ్ పోలీసులు బాలరాజ్ సూచించారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. మహిళలను వేధిం పులకు గురిచేసిన వారిని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఉద్యోగస్తులకు అవగాహన కల్పించారు. సమాజంలో మహిళలపై జరు గుతున్న నేరాలను అరికట్టాలనే ఉద్దేశంతో నారాయణపేట జిల్లా పరిధిలో షీ టీమ్ పోలీసులు మహిళ నేరాలను అరికట్టాలని ఉద్దేశంతో పని చేస్తున్నారు. మహిళలు తమకు జరిగిన నష్టాలను ధైర్యంగా పోలీసులకు చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు బలరాజ్, సమీన, చెన్నయ్య, భరోసా టీమ్ రాధిక, దేవి మహిళా సాధికారత సంస్థ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఎరువులను ఎమ్మార్పీ ధరలకే అమ్మాలి..

- వ్యవసాయ జిల్లా అధికారి జాన్ సుధాకర్

నవ తెలంగాణ- ఊట్కూర్

ఎరువులను ఎమ్మార్పీ ధరలకు అమ్మాలని వ్యవసాయ జిల్లా అధికారి జాన్ సుధాకర్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఎడవెల్లి , అవుసులోని పల్లి గ్రామాలలోని ఫర్టిలైజర్ (ఎరువుల) దుకాణాలను ఆయన తనిఖీ చేశారు . దుకాణాలలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎరువులను అధిక ధరలకు అమ్మితే చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
మంగళవారం | జూలై 16, 2024 | www.navatelangana.com

ప్రజావాణికి 18 ఫిర్యాదులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి జిల్లా పోలీస్ కార్యాలయానికి 18 ఫిర్యాదులు రాగా జిల్లా ఎస్పీ టీ. శ్రీనివాసరావు ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విన్నారు . ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్టప్రకారం తగు చర్యలు తీసుకోవాలని ఆయా సర్కిల్ అధికారులకు, ఎస్సై లకు సూచించారు. పట్టదగిన నేరాలలో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుందని ఎస్పీ బాధితులకు భరోసా నిచ్చారు. అలాగే సివిల్ ఫిర్యాదులను కోర్టులోనే పరిష్కరించుకో వలసిందిగా పిర్యాదు దారులకు సూచించారు. ఈ రోజు వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి 10, గొడవలకు సంబంధించి - 01 , ప్లాట్స్ కబ్జా కు సంబంధించి - 02, పత్తి పంటను నాశనం చేయుటకు కు సంబంధించి - 01, ఫోర్జరీ కి సంబంధించి - 01, వేధింపులకు సంబందించి - 01, ఇతర అంశాలకు సంబంధించి -02 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.

అధిక వర్షాల కారణంగా ..
జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- డీ ఎం హెచ్ఓ డాక్టర్ శశికళ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలు వర్షాలు పడుతున్న కారణంగా అప్రమత్తంగా ఉండాలని పలు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శశికళ పేర్కొన్నారు.. జిల్లా నందు కురుస్తున్న వర్షాలకు ముఖ్యంగా గ్రామాలలో దగ్గు, జలుబు, గొంతు నొప్పి, జ్వరం, కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు,శ్వాసకోశ సమస్యలు, తిన్న ఆహారం జీర్ణంకాక పోవడం వంటివి సీజనల్ వ్యాధులుగా చెప్పుకోవచ్చునని అన్నారు. అంతేకాకుండా వర్షాకాలంలో వచ్చే మరి కొన్ని వ్యాధులు ఇన్ఫ్లుఎంజా, మలేరియా, డెంగ్యూ జ్వరం, టైఫాయిడ్ జ్వరంతో పాటు హెపటైటిస్- ఏ. ఈ వ్యాధులు ప్రధానంగా వెలుగు చూస్తుంటాయని, ఈ వ్యాధులు బారిన అన్నీ వయసుల వారు పడుతుంటారని, కానీ చిన్న పిల్లలు, వృద్ధుల్లో ఈ వ్యాధుల వలన ఎక్కువ హానీ ఉంటుందని అన్నారు. అందరూ ఇళ్లలో ఆహార పదార్థాలపై మూతలు ఉంచు కోవాలని .. నీటిని కాచి వడపోసి త్రాగాలని మరి పరిశుభ్రతను పాటిం చాలని, భోజనానికి ముందు , మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన అనంతరం సబ్బుతో చేతులు కడుకోవాలని సూచించారు. జిల్లాలో ఓఆర్ఎస్ డిపోలను ఏర్పాటు చేసి అత్యవసర మందులతో ఇంటింటి ఫీవర్ సర్వే చేస్తున్నారన్నారు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశా కార్యకర్తలు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న వైద్యాధికారులు సిబ్బంది ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్వైజర్లతో ,ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసి, ఎవరికైనా వైద్యంలో ఇబ్బందులు ఉన్న వారిని తక్షణమే 108 సహాయంతో జిల్లాకు పంపాలని సూచించారు.

పెన్షనర్ల జేఏసీ ..
చలో కలెక్టరేట్ విజయవంతం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం పెన్షనర్ ల జే.ఏ.సీ. రూపొందించిన దశల వారీ ఆందోళనా కార్యక్రమాల్లో భాగంగా జూలై 15(సోమవారం) తొలివిడత కార్యక్రమమైన చలో కలెక్టరేట్ గద్వాలలో విజయవంతమైంది. గద్వాల జిల్లా పరిధిలోని అలంపూర్ , గద్వాల రెండు ట్రెజరీల నుండి నలభై మంది పైగా పెన్షనర్లు అయా ప్రాంతాల నుంచి ఎవరికి వారు స్వంత వాహనాలను ఏర్పాటు చేసుకొని ఉదయం 10 గంటల వరకే జిల్లా కేంద్రానికి తరలి వచ్చారని అన్నారు. మహిళా పెన్షనర్లు కూడా పురుషులకు ధీటుగా పాల్గొన్న పెన్షనర్ల ఆందోళనా కార్యక్రమం ఉదయం 11 గం.కు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా చేరుకొని పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంలో నూతన తెలంగాణా ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరి నశించాలని , సత్వరం సమస్యలన్నీ పరిష్కరించాలని నినాదాలు చేస్తూ వెళ్లి గద్వాల జిల్లా కలెక్టర్ గారికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపవలసిన తమ డిమాండ్ల తో రూపొందించిన లేఖను అందజేశారు. పెండింగ్లో ఉన్న నాలుగు డీ.ఏల తో పాటు ఐ.ఆర్.పెంపు , నూతన పీ.ఆర్.సీ .ప్రకటన , నగదు రహిత ఆరోగ్య పథకం సత్వర మంజూరూ , స్పెషల్ టీచర్లుగా పనిచేసిన కాలానికి పెన్షనరీ బెనిఫిట్స్ ఇవ్వడం , ప్రతి జిల్లాకు రెండు వెల్నెస్ సెంటర్ ల మంజూరు తదితర డిమాండ్లతో కూడిన లేఖను వెంటనే ప్రభుత్వానికి పంపుతానని , న్యాయమైన ఈ సమస్యల పరిష్కారంలో తన వంతు సహకారం ఉంటుందని కలెక్టర్ స్పందించారని జేఏసీ రాష్ట్ర నాయకుడు ఎండీ. ఇక్బాల్ పాషా , జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్ బాబు ,శంకర ప్రభాకర్ , జేఏసీ.భాగస్వామ్య సంఘాల నాయకులు రామన్ గౌడ్ , స్వామి రెడ్డి , అబ్దుల్ రజాక్ ,ఏలీయా , డి. హనుమంతు , ఫరీదా బాను , పౌల్, ప్రకాశం ,జాఫర్ , శామ్యూల్ ప్రభాకర్ , ఇబ్రాహీం , అలంపూర్ ట్రెజరీ పరిధి నాయకులు డేవిడ్ , సుజ్ఞానం , నాగేశ్వర్ రావు , భ్రమరాంబ తదితరులు అనంతరం జరిగిన సభలో పాల్గొని ప్రసంగించారు. న్యాయమైన సమస్యలు సత్వరం పరిష్కరించని పక్షంలో జూలై 30న చలో హైదరాబాద్ మహా ధర్నా చేపడతామని హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో ..
నాగర్‌కర్నూల్ విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ - కందనూలు

ఆదివారం హైదరాబాద్‌లో సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన సెవెంత్ తెలంగాణ స్టేట్ తైక్వాండో పోటీలు క్యోరుగి ,పూమ్సే , విభాగాలు,నిర్వహించారు. ఈ పోటీలో హైదరాబాద్, మేడ్చల్ ,మల్కాజ్గిరి, వరంగల్, రంగారెడ్డి ,మెదక్, సిద్దిపేట్, వివిధ జిల్లాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కి చెందిన విద్యార్థులు వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులతో పోటీపడి పుంసే విభాగంలో సబ్ జూనియర్ బాయ్స్ బ్లాక్ బెల్ట్ విభాగంలో ఏ, మణికంఠ బ్రోస్ మెడల్ సాధించింది. క్యాడెట్ బాయ్స్ బ్లాక్ బెల్ట్ విభాగంలో ఏ, విగ్నేష్ సిల్వర్ మెడల్ సాధించడం జరిగిందిపుంసే సబ్ జూనియర్ గర్ల్స్ విభాగంలో కె. రితిక బ్రౌన్స్ మెడల్స్ సాధించారు.క్యాడెట్ గర్ల్స్ విభాగంలో అక్షర బ్రోన్స్ మెడల్ సాధించారు. మెడల్స్ గెలుపొందిన విద్యార్థులను తెలంగాణ స్టేట్ తైక్వాండో జనరల్ సెక్రెటరీ వహాస్ అలీ ఖాన్ విద్యార్థులకు మెడల్స్ వేసి అభినందించారు. విద్యార్థులు మాస్టర్ రవికుమార్ దగ్గర శిక్షణ తీసుకుంటున్నారు. మెడల్ సాధించిన విద్యార్థులను నాగర్కర్నూల్ జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ టీ. శ్రీను. తైక్వాండో ట్రెజరర్ స్వాతి, వైస్ ప్రెసిడెంట్ డి, రామకృష్ణ పలువురు ప్రముఖులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

ఘనంగా వనమహోత్సవం



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెంబర్ 9 లో మున్సిపల్ ఖాళీ స్థలంలో సోమవారం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, మున్సిపల్ కమిషనర్ సునీత, వివిధ వార్డ్ కౌన్సిలర్లు మహేష్, మహ్మద్ సలీం, ఎమ్మెల్యే పీ ఎ చిట్టెం మాధవరెడ్డి, నాయకులు బండి వేణుగోపాల్, దొడ్డి కథలప్ప (కార్తీక్) రమేష్, మహిళా గ్రూప్ సభ్యులు, వార్డు ప్రజలు, మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

వనమహోత్సవ లక్ష్యాలను..
వందశాంతం సాధించాలి : కలెక్టర్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కలెక్టర్ బీ. ఎం సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటి అందరిలో స్ఫూర్తిని నింపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. భావితరాల మనుగడకు మొక్కలు నాటి పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పచ్చదనం పెంపొందించడం కోసం ప్రజలందరూ భాగస్వాములై మొక్కలు నాటాలన్నారు. ఈ సందర్భంగా 15 లక్షల మొక్కలు నాటేందుకు జోగులాంబ గద్వాల్ జిల్లాకు లక్ష్యంగా నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గ్రామలకు 2.8 లక్షల మొక్కలను ఇప్పటికే పంఎణీ చేయడం జరిగిందని, అన్ని గ్రామ మండల స్థాయిలో ఎంపీడీఓ లు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడం ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 35 శాతం మొక్కలు నాటడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జులై, ఆగస్టు మాసాలలో సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని, ఈ రెండు నెలలో వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలను సాధించే విధంగా మొక్కలు నాటి





అట్టి మొక్కలను సంరక్షిం చాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు తమకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు భాద్యతగా మొక్కలు నాటలన్నారు. ఆలోచన బాగున్నా ఆచరణ లేకపోతే ఫలితాలు దక్కవని, నాటిన ప్రతి మొక్కను ఎంతో భాద్యతతో సంరక్షించేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ముసిని వెంకటేశ్వర్లు, నర్సింగ రావు , జెడ్పీ సీ.ఈ.ఓ కాంతమ్మ జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించాలి ..

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి (48) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను కలెక్టర్ , అదనపు కలెక్టర్లు ముసిని వెంకటేశ్వరులు, నర్సింగరావు లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికి అప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లోనూ వాల్మీకులు ముందుండాలి

- ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేలు గుమ్మం రామరాజు పార్థసారథి , ఎమ్మెల్సీ మధుసూదన్ నాయుడు

నవతెలంగాణ - ఉండవల్లి



వాల్మీకి బోయలు అన్ని రంగాల్లోనూ ముందు ఉండాలని, రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు గుంతకల్ గుమ్మం రామరాజు ఆదోని శాసనసభ్యులు పార్థసారథి ఎమ్మెల్సీ మధుసూదన్ నాయుడు అన్నారు. సోమవారం అల్లంపూర్ చౌరస్తాలోని బీ.వీ.ఆర్ ఫంక్షన్ హాల్ లో వాల్మీకి బోయ సన్మాన కార్యక మాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేలు బోయ వాల్మీకులు నలుగురు ఉన్నట్లు ఏ పార్టీ వారైనా ఐక్యతగా ఉండి అభివృద్ధి పనులకు శ్రీకారం చూస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా దక్షిణ కాశీ అయిన అల్లంపూర్ జోగులాంబ ఆలయాలను సందర్శించారు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చౌరస్తాలో గజమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఉందని బిజెపి పార్టీ నుంచి ఆదోని ఎమ్మెల్యేగా ఉన్నట్లు ఏపీలో కూడా వాల్మీకులు ఎక్కువ సంఖ్యలో ఉన్నారని అల్లంపూర్ నియోజకవర్గం లో కూడా వాల్మీకులు ఎక్కువ సంకలో ఉన్నట్లు వారి అభివృద్ధి కోసం వాల్మీకి బోయాల ను ఎస్సీ వర్గీకరణలు కలిపితే అభివృద్ధి చెందిందుకు అవకాశం ఉంటుందని వారు అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు కలిసి పనిచేసే వాల్మీకుల హక్కుల కోసం న్యాయమైన డిమాండ్ల కోసం కట్టుగా పని చేస్తామని వారు హామీ ఇచ్చారు. అల్లంపూర్ నియోజకవర్గం లో కూడా బోయలు ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిపించాలని వారుద్యమ వ్యక్తపరిచారు. 2029 జరిగే శాసనసభ ఎన్నికల్లో జనరల్ స్థానంలో వచ్చిన ఏ పార్టీ నుంచైనా పోటీ చేసి బోయ వాల్మీకులు అన్ని స్థానాల్లో పోటీ చేసి గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. మా సహాయ సహకారాలు కూడా అందిస్తామని ప్రచారంలో పాల్గొని గెలిపించిన కృషి చేస్తామని తెలిపారు. గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మం రామరాజు మాట్లాడుతూ వాల్మీకుల ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గుంతకల్ లో ముందే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయలో బోయ వాల్మీకులు వాల్మీకి సోదరుడు పోటీ చేస్తే అందరూ కలిసికట్టుగా గెలిపించాలని కోరారు. నియోజవర్గంలో బోయ వాల్మీకులు సమస్యల్లో ఉన్న పట్టించుకోకపోవడంతో అభివృద్ధికి నోచుకోలేదని వారన్నారు. వాల్మీకులు తమ హక్కుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పోరాడి సాధించుకోవాలని వారన్నారు. ఎమ్మెల్సీ మధుసూదనాయుడు మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ ప్రజా ప్రతినిధులు ఎల్లవేళలా మీకు సహకారాందిస్తామని. రాజకీయ సామాజిక ఆర్థిక రంగాల్లో తోడ్పాటు అందిస్తామని వారు తెలిపారు. మీ సమస్యలు ఉంటే తమ దృష్టి తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సీనియర్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ఘనంగా పూలమాల శాలువాలతో సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బి మద్దిలేటి రాష్ట్ర నాయకులు మధుసూదన్ మధు నల్ల శ్రీనివాసులు దేవాలయం చైర్మన్ కృష్ణయ్య నియోజవర్గంలోని బోయ వాల్మీకులు తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీలో చేర్పించాలని ర్యాలీ

గట్టు : అంగన్వాడీ బాట కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని బలిగెర గ్రామంలో అమ్మ బాట సోమవారం 2 1/2 సంవత్సరం నుంచీ 6సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని పౌష్టికాహారం తో పాటు ఆట పాటల ద్వారా విద్యను అందిస్తామని పిల్లలకు స్కూల్ యూనిఫామ్ పిల్లలలో సమగ్రాభివృద్ధి జరిగేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బడి బాట కార్యక్రమం ద్వారా ర్యాలీ చేస్తూ పిల్లల తల్లితండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లక్ష్మీ శోభ అలివేలమ్మ కవిత ప్రశాంతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దినవతి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి : ఎంపీడీ





గట్టు : మండల కేంద్రంలోని కేజీబీవీ జూనియర్ కళాశాలలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రత్యేక అధికారి గుంటి గోపిలత మొక్క నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరూ మొక్క నాటితే వాళ్లే బాధ్యత కూడా తీసుకోవాలని అన్నారు.మొక్కల పెంపకంతో మనకు ఎంతో రాబోయే రోజుల్లో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం , విద్యార్థినులు పాల్గొన్నారు. మొత్తానికి కళాశాలలో సుమారు 200 మొక్కలు నాటాలని నిర్ణయించుకున్నట్లు ప్రత్యేక అధికారి తెలిపారు. అలాగే గట్టు మండల కేంద్రంలోని మహిళా సమైక్య భవనం దగ్గర తెలంగాణ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గట్టు ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులతో కలిసి ఎంపీడీవో చెన్నయ్య మొక్కలు నాటారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని సూచించారు. ఇది అందరి జీవితంలో అలవాటు కావాలన్నారు. ప్రభుత్వం మొక్కలు పంపిణీ చేస్తోందని... మన మండలంలో మొత్తం 27 గ్రామ పంచాయతీలకు సంబంధించిన 27 నర్సరీలు ఏర్పాటు చేశామన్నారు. ఇందుకు ప్రజల సహకారం అవసరమన్నారు. కాలుష్యం తగ్గాలంటే, వ్యాధులు దరి చేరవద్దంటే అందరూ చెట్లు పెంచడంపై దృష్టి సారించాలన్నారు. ప్రతి మొక్కకూ జియో ట్యాగింగ్ చేయాలన్నారు. దీనిని ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా సామాజిక కార్యక్రమంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మహేష్ , ఏపీ ఎం సాంబశివుడు, ఏపీఓ స్వామి , పంచాయతీ కార్యదర్శులు , టెక్నికల్ అసిస్టెంట్లు మహిళా సంఘాల సభ్యులు ఫీల్డ్ అసిస్టెంట్లు మండల ప్రజా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసేందుకు ప్రణాళిక

- శ్రీశైలం ముంపు బాధితుల

నవతెలంగాణ - ఉండవల్లి



ఎన్నో సంవత్సరాల నుంచి శ్రీశైలం ముంపు బాధితుల గోడు ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో బాధితులు తీవ్ర అన్యానికి గురయ్యారు. అందులో భాగంగా తమ న్యాయమైన డిమాండ్ల కోసం. సోమవారం అల్లంపూర్ చౌరస్తా లోని మార్కెట్ యార్డులో కొల్లాపూర్ అలంపూరు నియోజవర్గాలోని ముంపు బాధితులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ని కలిసేందుకు ప్రణాళిక రూపొందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అనుమతితో. మాజీ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎమ్మెల్యే సంపత్ కుమార్‌ను కలిసిన అనంతరం బాధితుల సమస్యలను విని పించి 98 జీవో కింద కొంతమందికి ఇచ్చే మిగతా వాళ్ళని వదిలిపెట్టడం అన్యాయం చేసినట్లు అవుతుందని, వారికోసం సీఎంను త్వరలో కలవన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ఆ ల్లంపూర్ నియోజవర్గంలోని ముంపు బాధితులు అయ్యప్ప స్వామి మద్దిలేటి లక్ష్మన్న నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

- డాక్టర్‌శ్రీనివాసరెడ్డి

నవ తెలంగాణ - మక్తల్

మద్వార్ సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలని డాక్టర్ శ్రీనివాసరెడ్డి అన్నారు. మ ద్వార్ ప్రాథమిక పాఠశాల వద్ద గల ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్కూల్ హెడ్మాస్టర్ వెంకట రాములు రామాం జనేయులు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, గ్రామపంచాయతీ సిబ్బంది కలిసి మొక్కలను నాటి నీళ్లు పోశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు బుడబోయి బాలు మాజీ స్కూల్ చైర్మన్ గుడిసె తిమ్మయ్య రాము తదితరులు పాల్గొన్నారు

